Reg No. 1118

పిడిపత్రిక ఒకఅణా.

కోప్రాన్ పెద్దసైజు	రు. 2–2–0
కోప్రాన్ మీడియంసైజు	రు. 1–2–0
టెండర్ గం	రు. 1–2–0
కోప్రాన్ తైలము	రు. 1–2–0

మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు :
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ,
ఆర్మీనియన్ స్ట్రీట్,
మదరాసు.

ఆంధ్రపత్రిక

3162203

Founder : K. NAGESWARA ROW

VOL 31 · THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 18-8-1944 No 112



దక్షిణ ఫ్రెంచికోస్తాలో మిత్రసేనలకు సుస్థిరస్థానాలు

కొన్నిచోట్ల 8 మైళ్లు చొచ్చుకొనిపోయినవి: వాయుమార్గాన అదనపు సేనల సహాయం



లండన్, ఆగస్ 16 : దక్షిణఫ్రాన్సులో మిత్రసేనల యుద్ధసంరంభం నిర్ణీతకార్యక్రమంప్రకారం సాగిపోతున్నదని ఆర్జీర్స్ రేడియో ప్రకటన తెలియజేస్తున్నది.

దక్షిణ ఫ్రెంచితీరంపై క్రొత్తగా దండయాత్ర ప్రారంభించిన మిత్రదళాలుకోస్తాలో కాలు తొక్కి స్థిరంగా నిల్వగలిగినవనీ ఏ స్థానాలను లొలిలక్ష్యంగా పెట్టుకున్నారో అవన్నీ వశపడినవనీ ఇటలీలోని మిత్రకార్యాలయంనుంచి వెలువడిన అధికారప్రకటన తెలుపుతున్నది. విమానాలద్వారా, పారాషూట్లద్వారా దిగిన బ్రిటిష్, కెనడియన్ సేనలు యుద్ధరంగానికి అదనపు జర్మన్ బలాలు రాకుండా జయప్రదంగా అరికట్టగలుగుతున్నవనికూడా ఇదే ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

మంగళవారంనాడు వశపడిన బీచ్ హెడ్ ప్రాంతాలలో బుధవారం ఉదయంవరకు ఫ్రెంచి, అమెరికన్ సేనలు చిన్నచిన్న పడవలలో మహాప్రవాహంయాదిరి దిగుతూనేవున్నవి.

ఫ్రెంచి దక్షిణతీరంపై నిన్న దిగుతున్నప్పుడు మిత్రసేనలు ఒకచోటమాత్రం తీవ్రమైన ప్రతిఘటనను ఎదుర్కొన్నవి. ఈ ప్రతిఘటన కారణంగా మిత్రసైనికులు అక్కడ దిగడం అసంభవమైంది.

మరొక కాల్బలదళం

గ్లయిడర్లద్వారా, విమానాలద్వారా మరొక కాల్బలదళం నిన్న దక్షిణఫ్రాన్సుపై దించబడిందని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఈ మిత్రసైనికదళం ఏవిధమైన ప్రతిఘటననూ ఎదుర్కొనలేదు.

కేన్స్, టులాన్ పట్టణాలమధ్య మిత్రసేనలు కాలూని స్థిరంగా నిల్వగలిగినవని అధికారప్రకటన.

మిత్రసేనలు ఇప్పటికి కోస్తాదాటి కొన్నిస్థానాలలో 8 మైళ్లవరకు చొచ్చుకుపోగలిగినవని.

అపార సంఖ్యాబలంతో ఫ్రెంచి అమెరికను సైనికులు సంపూర్ణ ఆయుధధారులై దక్షిణఫ్రెంచికోస్తాపై విజృంభిస్తున్నారు. ఈ సేనలు అపార ధైర్యసాహసాలను ప్రదర్శిస్తున్నవి.

రివీరా తీరంలో వేలకొద్దీ అమెరికను సైనికులు చాలాదూరం పురోగమించారని కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ ప్రతినిధి విన్‌స్టన్ బర్డెట్ తెలియజేస్తున్నాడు.

ప్రఖ్యాత నౌకాశ్రయం టులాన్ పశ్చిమంగా 80 మైళ్ల దూరంలో మాత్రమే వుండడంచేత, ఇక్కడ శత్రుకోస్తారక్షణలు అంత విశేషంగా లేకపోవడంచేత మిత్రసేనలు రివీరా ప్రాంతంలో దిగడానికి నిశ్చయించుకొని వుంటవని అబ్దుల్ ఖ్వాషీ (ఇటలీలో భారతీయ విలేఖరి) వ్రాస్తున్నాడు.

మిత్రసేనలు దండయాత్ర ప్రారంభించిన 6 గంటలలోనే మూటికిపైగా బ్రిడ్జిహెడ్సు వశపడినవని దండయాత్ర తీరంలోని ఒక మిత్రనౌకనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు మిత్రరాజ్య సేనానులు అనేకరోజులక్రితమే ఈ దండయాత్రకు అవసరమైన అనేక చిన్నచిన్న నౌకలను మెడిటరేనియన్ తీరాలలో కేంద్రీకరించి వుంచారు. క్రూయిజర్లు, డిస్ట్రాయర్లు తమ తమ గమ్యస్థానాలను ఏవిధమైన ప్రతిఘటననూ యెదుర్కొనకుండా చేరగలిగినవి. గత కొన్నిరోజులుగా మెడిటరేనియన్ తీరం పొడుగునా మిత్రవిమానాలు విజృంభించి దాడులు జరిపినవి.

బ్రిడ్జిహెడ్ విస్తరణకు మిత్రఆయుధబలం, అదనపు అంగబలం విధివిధానాలు లేకుండా చేరుతున్నవని అబ్దుల్ ఖ్వారిషీ వ్రాస్తున్నాడు. భూతల దళాలకు, నౌకాదళానికు మిత్రవిమానదళాలు అందిపుచ్చుకున్నట్లు సకాలంలో సహాయపడినవనీ, మెడిటరేనియన్ కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

ప్రధాని చర్చిల్

బ్రిటిషు ప్రధాని చర్చిల్, అమెరికన్ యుద్ధశాఖ సహాయమంత్రి రాబర్టు పాట

2 వ పేజీ చూడండి

రెండవరంగంలో మిత్రసేనానులు : అమెరికన్ నౌకాదళాధిపతి ఎర్నెస్టు కింగ్. జనరల్ ఐసెన్‌హోవర్ (మిత్ర సర్వసేనాని) జనరల్ మార్షల్ (అమెరికన్ సర్వసేనాధిపతి) ఫ్రాన్సు రంగంలోని ఇతర సేనానులలో యుద్ధపరిస్థితుల చర్చించుతూ వున్నారు.

కేంద్రశాసనసభ

నవంబరు కార్యక్రమం

ఢిల్లీ, ఆగస్టు 16: కేంద్రశాసనసభ నవంబరు 1 తేదీన ప్రారంభమై ఒకపక్షం రోజులు జరుగును. చావుపన్ను, బొంకింగు బిల్లు, రెండు కార్మికచట్టాలు చర్చింపబడును.

లోకోద్ధరణ సంస్థానికి ఇండియా సుమారు 12 కోట్లు చందా చెల్లించుటకు అసెంబ్లీ అనుమతిని ప్రభుత్వంవారు కోరెదరు. ప్రపంచ ఆర్థికసభలో నిర్ణయాలగూర్చి, సర్ రైజుమనుగారు విదేశాలు పోయి చేసిన పనిగూర్చికూడ సభలో చర్చింపబడవచ్చును.

ఇత్తడి వస్తువుల కంట్రోలుగూర్చి సివిలు సప్లయిస్ కంట్రోలరు జనరలుగారు ఈవారం యిచట వర్తకులతోను ఉత్పత్తిదారులతోను చర్చించిరి.

కేంద్రశాసనసభ

అధికారాలు

ఫెడరల్ కోర్టులో విచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16 : వ్యవసాయేతర ఆస్తుల సందర్భంలో మరణశుంకాలు విధించుటానికి శాసనసభలకు అధికారం వున్నదా లేదా అని గవర్నర్ జనరల్-ఇన్-కౌన్సిలు వారు గావించిన స్పెషల్ రిఫరెన్సును ఫెడరల్ కోర్టువారు ఇవాళ విచారించారు.

రానున్న శాసన విషయాలలో రాజ్యాంగచట్టం 13 సెక్షనుక్రింద రిఫరెన్సు చెయ్యవచ్చును అనే యాశంపై వాదప్రతివాదనలు జరిగినయి. ఇండియా అడ్వొకేటు జనరల్ మిత్తరుగారు ఫెడరల్ కోర్టువారి తున్నది కేవలము విచక్షణాధికారమే అనిన్నీ, ఈ విషయంలో రిఫరెన్సుచెయ్యవచ్చుననీ పన్నుల సందర్భంలో శాసనం చెయ్యవచ్చు. ఈ విషయంలో ఫెడరల్ కోర్టువారి అభిప్రాయం సలహా పూర్వకంగా ఎంచబడునేకాని ఎవరినీ బాధించదని చెప్పారు.

సర్ అల్లాడిగారు సరియైన ప్రతిపాదనలు, అందుకు తగిన కారణాలు కోర్టువారి ఎదుట ఉపసంహరించినగాని, అస్పష్ట విషయములపై ఫెడరల్ కోర్టువారు అభిప్రాయముల వెల్లడింపరాదనిరి.

న్యా॥ సర్ వరదాచారి:—ఇప్పుడున్న ప్రశ్ననా, లేక రాబోయే ప్రశ్నలనా మేము సరిగా ఆలోచించవలెనని మీరు చెప్పినది.

సర్ అల్లాడి:—కోర్టువారు ఖండితమైన అభిప్రాయము వెల్లడించవలసి వచ్చినప్పుడు, ఆయా బిల్లుల, శాసనాల స్వరూపం తెలుసుకోవాలి. ఇప్పుడు మీ ఎదుట ఎల్లాంటి ముసాయిదాగాని లేదు:

కోర్టువారు లేచే సరికి ఇంకా వాదనలు ముగియలేదు.

తాముగానే పోలీసులకు వశమైరి

కాన్పూరు, ఆగస్టు 16 : కాన్పూరులో కాంగ్రెసువాదులు శ్రీ కుర్షీద్ బహదూర్, శ్రీ రాజారాంగాగ్లను 1942 సం॥ ఆగస్టు మాసం నుంచి పోలీసువారు వెదకుచున్నారు. ఇప్పుడు వారు స్వయముగానే వెళ్లి పోలీసులకు చిక్కినట్లు తెలియవచ్చినది.

బాల్టిక్‌లో రష్యన్ విజృంభణ

అరికట్టుటకు జర్మన్‌ల విశ్వప్రయత్నం

మాస్కో, ఆగస్టు 16 : సాండోమీర్జు నగరాన్ని రష్యనుసేనలు ప్రవేశించాయనీ ఆ నగరవీధులలో ఇప్పుడు పోరాటం జరుగుచున్నదని రష్యనుప్రభుత్వం నేటి రాత్రి ప్రకటించింది. ఇది విస్చులానదిమీద ఉన్న పట్టణం. లూబ్లిను నగరానికి నైరృతిగా 50 మైళ్ల దూరంలోఉంది. సాండోమీర్జుకు నాయవ్యంగా రష్యనుసేనలు చాలా తీవ్రంగా యుద్ధంచేసి జయించుకొనివచ్చాయి. విస్చులానది ఎడమఒడ్డుకు రష్యనుసేన ఎక్కువగా దిగుతోంది. ఆ ఎడమఒడ్డు ప్రాంతాన్ని ఎక్కువగా ఆక్రమిస్తోంది. అక్కడ అనేకగ్రామాలు రష్యనుల వశమైనాయి. కాని, అక్కడనే శత్రువు భీకరంగా ఎదిరించి పోరాడుతున్నాడు.

ప్రాతఃకాలానగరంలోని ఉత్తరభాగంలోనే యుద్ధం చాలా క్లిష్టంగా కష్టంగా జరిగిందికాని అక్కడి పోరాటం ఇప్పుడు చాలాపరకు తగ్గిందనీన్నీ ఆపోరాటంలో జర్మనులకు చాలా విపరీతమైన జనష్టం కలిగిందనీన్నీ పోలెండు స్వదేశైన్యాధిపతియైన జనరలు బోరుగారు నేడు ప్రకటించారు. వార్సాలోని జనానికి కావలసిన సామగ్రులను మిత్రమండలి

2 వ పేజీ చూడండి

హిట్లరు హత్యాప్రయత్నకారకుడు

లండను, ఆగస్టు 16 : హిట్లరును చంపవలెనని ఇటీవల జరిగిన కుట్రకు కారకుడని నిందింపబడినడా॥ కార్లో గోర్డెలర్ (లీప్జిగ్ నగర మాజీ పురపాలకాధ్యక్షుడు) గత శనివారం అరెస్టుచేయబడెనని లిస్బియం రేడియో నేటిరాత్రి ప్రకటించింది. అతనిని పట్టుకొనుటకు ఆచూకీ ఇచ్చినవారికి 50 వేల పౌనుల బహుమానం ఇస్తామని ఇదివరలో జర్మను ప్రభుత్వం ప్రకటించింది.

ఫ్లారెన్సునగరంలో అంతఃకలహం

జర్మనులు ఫిరంగులు కాల్చడం విరమించారు

లండను, ఆగస్టు 16 : మసులోనీ పక్షమునకు చేరిన రిపబ్లికను బ్లాకుషర్టు సైనికులకన్నూ అనగా ఫాసిస్టులకన్నూ, ఇటలీ విమోచన కై మిత్రపక్షాభిమానులై పోరాడే దేశభక్తపటాలములకు ఫ్లారెన్సునగరంలోని ఉత్తరప్రాంతంలో తీవ్రయుద్ధం ఇదే మొదటిసారి అంతఃకలహం సంఘర్షణగా జరుగుతోందని ఇటలీలోని భారతీయపటాలముల వెంట ఉండే వార్తానిలేఖరియైన అబ్దుల్ ఖలేకు కరేమ్‌గారు తెలియజేస్తున్నారు. ఫాసిస్టుపక్ష సైనికులకు జర్మనులు తమ టాంకు దళములతోను, ఫిరంగిదళములతోను మద్దతు ఇస్తున్నారు. ఫ్లారెన్స నగర ఉత్తరప్రాంతంలో జర్మను గస్తీసేనల సంచలనం కూడా అక్కడక్కడ కన్పిస్తోంది. దేశభక్తులైన ఇటాలియను సైనికులు మిత్రసేనలకు తోడ్పడి ఫ్లారెన్స నగరంలో కావలసిన సౌకర్య సదుపాయములను కలుగజేస్తున్నారు.

ఈ నగరంలోని ముప్పాతికవంతు జనానికి కావలసిన ఆహారపదార్థముల నన్నింటిని, ఇచటి మిత్ర సైనికాధికారులే సప్లయిచేస్తున్నారు. నదికిఉత్తరంగా మిత్రసేనల వశమైన ప్రాంతానికి, జర్మను సైనిక శ్రేణులకూ మధ్యనుండే ప్రదేశంలో మాత్రం చాలా భీతత్వంగా ఉంది. ఫ్లారెన్సునగరంలో మిసరీకార్డియా అనే

2 వ పేజీ చూడండి

రెక్కలబాంబుల తరంగ పరంపరలు

రాజమందిరానికి నష్టం

లండను, ఆగస్టు 16 : నేటి సాయంకాలం ఇంగ్లాండు దక్షిణభాగం మీదకు రెక్కల బాంబుల తరంగ పరంపరలుగా వచ్చిపడ్డాయి సముద్రపు ఒడ్డుకు ఎవ్వరూ రాకూడదని నిషేధింపబడినప్పటికీ చాలామంది జనం ఆ సముద్రతీరానికి స్నానాలు చేయడంకోసం, ఖులాసాగా జలసాలు చేసుకొనడం కోసం వచ్చారు. విమానఘ్న ఫిరంగులు గర్జిస్తు సముద్రంలోనికి ఒక మైలుదూరం వరకు వెళ్లి పడేటట్లుగా అగ్నిగోళాలను వెదజల్లుతూ ఉంటే, ఆ సమయంలో ఆ సముద్రతీరానికి వచ్చిన జనం నిశ్చింతగా కాలక్షేపం చేశారు.

బకింగ్‌హామ్ భవనంపై బాంబులు

లండను, ఆగస్టు 17: రెక్కలబాంబులల్ల రాజమందిరమైన బకింగ్‌హాంపాలెస్ ఆవరణ ప్రదేశాలకుకూడ కొంత నష్టం కలిగింది. గతరాత్రి కూడా రెక్కల బాంబులు ఇంగ్లాండు దక్షిణజిల్లాలమీదకున్ను, లండన్ నగర ప్రాంతంమీదకువచ్చి కొంత జానష్టం సొత్తునష్టంకూడ కలుగజేసినవి.

ఫలెయిసీలో తీవ్రయుద్ధం

60 వేలమంది జర్మన్‌సైనికుల పలాయనం

నార్మండీనుండి లండన్‌కు ఫ్రెంచి కాందిశీకులు

నార్మండీనుంచి బ్రిటిష్‌సైనికు లిచ్చిన దుస్తులతో లండన్ చేరుకున్న ఫ్రెంచి ప్రజలు.

లండన్, ఆగస్టు 17 : నార్మండీలో జర్మన్ సప్తమసైన్యం మిత్రసేనల చేతులలో ఘోరపరాజయాన్ని పొందుతున్నదనీ, ఐతే, ఈ జర్మన్ దళం సర్వనాశనం కాగలదని చెప్పడానికి వీల్లేదనీ, 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన. ఫలెయిసీవద్ద జర్మన్ సేనల పలాయన మార్గం ఇప్పటికి 12 మైళ్ల వెడల్పునే వున్నది.

ఫలెయిసీ, ఆర్జెంటాన్ పట్టణాలు రెండూ ఇప్పటికి జర్మనుల చేతులలోనే వున్నవి. సెయింట్ పికిడెంట్రిమాంట్ నుంచీ టించిబ్రే నుంచీ, నార్బు మొదలు ఏడుమైళ్లవరకు, పురోగమించిన మిత్రగస్తీదళాలు ఫ్లెర్స్ అనే పట్టణం చేరినవి. డాం డెయన్ అడవిలో శత్రు శేషంలేదు. ఆర్జెంటాన్‌కు పశ్చిమంగా ఐదుమైళ్లదూరంలోవున్న ఎంకూష్‌వద్ద యుద్ధం జరుగుతున్నది.

అలెంకాన్ ప్రాంతంనుంచి తూర్పుదిశగా తిరోగమిస్తున్న మిత్రసేనలు చార్టర్స్-మ్రూ ప్రాంతంలో తీవ్రయుద్ధం సాగిస్తున్నవని జర్మను ప్రకటన; చార్టర్స్ పారిస్ నగరానికి 44 మైళ్లు నైరుతిదిశగా వున్నది; క్రూపట్టణం కూడా పారిస్‌కు వాయుమార్గాన 42 మైళ్లు వుంటుంది.

ఫలెయిసీ పొలిమేరలలో కెనడియన్ సేనలు చేరినవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఆకస్మికదాడి జరిపి ఈ మిత్రసేనలు నగర పొలిమేర్లలోకి తోసుకుపోయినవట జర్మనులు అనేక ఎదురుదాడులు జరిపారనీ, అవన్నీ విఫలమైనవనీ కూడా తెలుస్తున్నది. కేన్-ఫలెయిసీ రస్తాకు పశ్చిమంగా రాత్రి అంతా తీవ్రయుద్ధం జరిగింది. పశ్చిమంగా బ్రిటిష్ రెండవసైన్యం కూడా ఫలెయిసీరోడ్లలో చాలా వాటిని నరికివేసింది.

మిత్ర విజయాలు

ఆర్జెంటాన్‌కు వాయవ్యంగా 10 మైళ్లలో వున్న ఫుంటాండీస్ అనే పట్టణం అమెరికనుల వశమైంది. సెయింట్‌మాలో మిత్రసేనల వశమైందని జర్మను ప్రకటన అంగీకరిస్తున్నది. టించిబ్రే, డాంఫ్రంట్, గెర్, లాఫర్టీ పట్టణాలు కూడా మిత్ర వశమైనవి.

మిత్రసేనలు ఫలెయిసీ పరిసరాలలోకి ప్రవేశించినవనీ, ఆప్రాంతంలోని రహదార్లపై మిత్ర అధీనం ఏర్పడిందనీ ఐసెన్‌హోవర్ కార్యాలయప్రకటన తెలుపుతున్నది.

ఆర్జెంటాన్‌లో కొంత మిత్రవశం

ఆర్జెంటాన్ నగరంలో కొంతభాగం మిత్రవశమైంది! మిగతాభాగంలో శత్రుప్రతిఘటన తీవ్రంగా సాగుతున్నది. డిన్నార్డ్‌లో శత్రు ప్రతిఘటన అంతమైనట్లే. ఫ్రెస్ట్, జాబీలెట్ల పరిస్థితిలో మార్పేమీ లేదు.

జర్మనీలో శత్రులక్ష్యాలపై 1000 కి పైగా బాంబర్లు విజృంభించి దాడులు జరిపినవి.

ఫలెయిసీప్రాంత పలాయన మార్గంలో ప్రతిఘటిస్తున్న జర్మను సేనలకు లొంగిపోవలసిందని మిత్రసేనానులు 20 లక్షల కరపత్రాలద్వారా హెచ్చరిక చేశారు. కౌండీ ఓర్నీల మధ్యవున్న శత్రుసేనలను తుడిచివేయడమవుతున్నది. కేన్స్‌ప్రాంతంలో శత్రు ప్రతిఘటన తీవ్రతరమైంది.

యుద్ధం ముగియువరకు మార్పులకు తావులేదు

ప్రతిష్టంభనాపరిష్కారంగూర్చి గాంధి - వేవెలు ఉత్తరప్రత్యుత్తరాలు

గాంధిమహాత్మునకు వేవెలుప్రభువుకు జరిగిన ఉత్తరప్రత్యుత్తరము లీదిగువ ప్రకటింపబడినవి:—

గాంధిజీ లేఖ

దిల్‌కుష్ పంచగని, 15 జులై 44: —

ప్రియమిత్రమా,

న్యూస్ క్రానికల్ విలేఖరి గెర్డ్లరుద్వారా వెల్వడిన నా ప్రకటనలను మీరు చూచియే వుందురు. గెర్డ్లర్, దురుద్దేశంతోనే, నే చెప్పినదానికంటె ముందుగా, వాటిని ప్రకటించివుంటారు. అయితే, 1944 జూన్ 17-వ తేదీ నేను వ్రాసిన లేఖలోని విజ్ఞప్తులలో ఒకదానికన్నా మీరు అంగీకరించగలిగేపక్షంలో ఇదీ మంచికే వచ్చిందని భావిస్తాను.

భవదీయుడు,
గాంధి.

వేవెలుప్రభువు ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, జులై 22:

ప్రియమైన గాంధిగారూ,

జులై 15 వ తేదీనాటి మీ జాబుకు వందనములు. మీరు గెర్డ్లర్‌గారి కిచ్చిన ప్రకటనలూ, వాటిపై గావించిన వ్యాఖ్యలూ గమనించాను. మీరు ఒక నిర్దిష్టమైన, నిర్మాణాత్మకమైన సూచన ఏమైనా చేస్తే, అవిషయమై ఆలోచించెదనని నేనిదివరలో తెల్పిన విషయాలకు మించి, ఇప్పుడు వేరుగానే నేనేమీ చెప్పజాలను.

మీ విశ్వసనీయుడు,
వే వెల్.

గాంధిజీ సూచనలు

క్యాంపు పంచగని, జులై 27:

ప్రియమిత్రమా,

22 వ తేదీ మీవుత్తరం నాకు ఆశాభంగం కలగజేసింది. కాని ఆశాభంగకరమైన పరిస్థితుల్లోకూడా పనిచేయుటానికి నేనలవాటు పడ్డాను. ఇది నానిర్దిష్టమైనసూచన.

యుద్ధం జరుగునంతవరకు, సైనికపరిస్థితులు యథాప్రకారం కొనసాగేటట్లున్నూ, ఆర్థికంగా మాత్రం భారతదేశానికి బరువేమీ తగలకుండా వుండేటట్లున్నూ, ఈ రెండు మరతులకు లోబడి, సత్వర భారతస్వాతంత్ర్య ప్రకటన చేయవలసినన్నీ. కేంద్రశాసనసభకు బాధ్యత కలిగివుండే జాతీయప్రభుత్వం ఏర్పాటుచేయటానికిన్నీ బ్రిటిష్‌ప్రభుత్వంవారు ఆమోదించేట్టయితే, దేశపరిస్థితులలో మార్పు ఏర్పడినందున 1942 ఆగస్టు తీర్మానానుసారం సమష్టిశాసనోల్లంఘనం కూడదనిన్నీ, యుద్ధప్రయత్నానికి కాంగ్రెసు సంపూర్ణంగా తోడ్పడవలసిందనీ కాంగ్రెసు వర్కింగు కమిటికి సలహాయివ్వటానికి నేను సిద్ధంగావున్నాను. బ్రిటిషుప్రభుత్వమువారు పరిష్కారాన్ని కాంక్షించేయడల ఉత్తరప్రత్యుత్తరాలకు బదులు సమరసమైన మిత్రసంభాషణలు సాగించాలి. కాని, నేను మీచేతుల్లో వున్నాను. గౌరవప్రదమైన పరిష్కారానికి ఏమాత్రం ఆశ వున్నంతసేపూ నేను మీతలుపు తట్టుతూనే వుంటాను. పై విషయాలు వ్రాసింతరువాత ప్రభువులసభలో మన్‌స్టర్ ప్రభువు గారిచ్చిన సంగ్రహోపన్యాసానికి, నాకూ మనసులకూ అట్టే తేడా లేదు. ఉభయులు సంప్రదింపులకు అతి ప్రాతిపదికగా ఏర్పడవలసివున్నను.

విశ్వసనీయుడు,
(సం) యం. కె. గాంధి.

యుద్ధప్రయత్నం

వైస్రాయి జవాబు

ప్రియమైన గాంధిగారూ,

27-వ తేదీ మీజాబుకు వందనములు. మీసూచనలు ఏమంటే: (1) కార్యవర్గసభ్యులకు ఈక్రింది అంశముల గురించి సలహా ఇవ్వడానికి మీరు ప్రయత్నించడం. (అ) మార్పు తెచ్చిన పరిస్థితులలో 1942 ఆగస్టుతీర్మానంలోగల సమష్టిశాసనోల్లంఘనం జరుపకీలులేదనీ (ఆ) కాంగ్రెసు యుద్ధప్రయత్నంలో, ఈక్రింది మరతులకు లోబడి, పూర్తి సహకారం ఇవ్వాలనీ, (II) బ్రిటిష్‌ప్రభుత్వం తక్షణం భారతస్వాతంత్ర్యాన్ని ప్రకటించడం, (2) కేంద్రశాసనసభకు బాధ్యతగల జాతీయప్రభుత్వాన్ని స్థాపించడం— యీ దశలలో సైనిక వ్యవహారాలు, ప్రస్తుతానికి, భారతదేశానికి సైనిక శక్తుల

8 వ పేజీ చూడండి

'స్వాతంత్ర్యానికీ, పాకిస్థాన్‌కూ విరోధినిగాను'

నిమ్నజాతుల రక్షణే తన వాంఛితమని అంబేద్కర్

ఢిల్లీ, ఆగస్టు 16: "కేంద్ర ప్రభుత్వమునందొకడే ఒకడుగలడు. అతడు తప్పకయీ సూచనలకు (గాంధి-రాజాజి సూచనలు) ప్రతికూలంగానుండి ఎంత గర్వించాలో అంత గర్వించును. అతడే డా॥ అంబేద్కరు. అతడు తప్పక పేచీ పెట్టును"

అని గౌ॥ శ్రీనివాస శాస్త్రిగారు మదరాసుసభలో అనియుండిరి. దానిగూర్చి నేను సందర్శింపగ డా॥ అంబేద్కరుగారు, తాను స్వాతంత్ర్యానికిగాని, పాకిస్థానుకిగాని విరోధిని కానని యీ, తన సంఘానికి మాత్రం తగిన రక్షణలు కోరెదననియీ, చెప్పిరి. "ఈ కోర్కెలు అందరికి బాగా తెలుసు. నేను పేచీపెడతానని భయపడి వారు వాటి కంగీకరించుటకు ఆక్షేపణ యుండరాదు" అని వారనిరి.

తాళాలు వేసిన పోలీసులు

కాన్పూరు, ఆగస్టు 16 : కాన్పూరులో కాంగ్రెసువాదులు శ్రీ కుర్షీద్ బహదూర్, శ్రీ రాజారాంగాగ్లను 1942 సం॥ ఆగస్టు మాసం నుంచి పోలీసువారు వెదకుచున్నారు. ఇప్పుడు వారు స్వయముగానే వెళ్లి పోలీసులకు చిక్కినట్లు తెలియవచ్చినది.

నెహ్రూ విడుదల

అమెరికనుల విజ్ఞప్తికి హాలిఫాక్సు ప్రత్యుత్తరము

వాషింగుటను, ఆగస్టు 15: పండిత జవహరలాలు నెహ్రూగారిని వెంటనే విడుదల చేయవలెనని కోరుచు న్యూయార్కులోని నూరుమంది పెద్దలు పంపిన లేఖపై తాను వ్యాఖ్యానించవలసింది ఏమీలేదని హాలిఫాక్సు ప్రభువు యునైటెడ్ ప్రెస్సు విలేఖరితో అన్నారు. "అది భారతప్రభుత్వమువారు గమనించవలసిన వ్యవహారము" అనికూడా వారు అన్నారు.

రోమెల్ ఇంకా అసుపత్రిలో వున్నాడు

లండను, ఆగస్టు 17 : మార్షల్ రోమెల్ ఇంకా అసుపత్రిలోనే వున్నాడని జర్మన్ రేడియో ఈ రోజు ప్రకటించింది. ఒక జర్మన్ యుద్ధవిలేఖరి దర్శించగా రోమెల్ ఇలా తెలియజేశాడు : "నేను మరణించానని బ్రిటిషువారు తరుచూ ప్రకటిస్తూ వచ్చారు. కాని, సజీవంగానే వున్నాను. త్వరలో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందబోతున్నాను."

ప్రకటనలు

ఏలూరులోని ఈ క్రింద మిల్లులకు

కేమ్పింగు ఏరియాకు బియ్యము సప్లయి చేయుటకు ప్రతి నెల 3000 బస్తాలు ధాన్యం అవుసరంవున్నది. అమ్మువారు పూర్తి వివరములతో సదరు మిల్లుయజమానులకు దరఖాస్తు చేయవలెను.

1. శ్రీ గోపాలకృష్ణా రైసుమిల్లు "ఏ".
2. శ్రీ రంగనాథా రైసుమిల్లు.
3. శ్రీ వేణుగోపాలా రైసుమిల్లు.

శ్రీ సింహాచలం దేవస్థానం యిలాకా

పుట్టుకొప్పుల బంగళాలో సన్ 1358 ఫసలీలో జమవచ్చిన 5866 పౌనుల జుట్టు తే 30-8-44 దిని శ్రీ సింహాచలం కోవెల ఆఫీసులో మధ్యాహ్నము నాలుగుగంటలకు బహిరంగముగా యేలాం వేయబడును. బెజవాడ-నాగపూరు రైల్వేలైనులోయున్న సింహాచలం స్టేషనుకు వూరు మూడుమైళ్లదూరము. వివరములు తెలుసుకొనగోరువారు శ్రీ సింహాచలం దేవస్థానం అమీనుగారికి వ్రాసిన తెలుసుకొనగలరు.

విజయనగరం, 10-8-44. } (Sd) K. N. Anantha Raman I.C.S., Estate Collector

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

కందిపప్పు సప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే స్టాకు డిపోలకు 1944 ఆగస్టు మొదలు అక్టోబరు వరకు మూడునెలలు కందిపప్పు సప్లయి చేయుటకు నీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. సప్లయి చేయబడు కందిపప్పు శ్రేష్ఠమైనదై యీసంవత్సరపు పంటదై వుండవలెను. మంచి రుచి, వాసన కలిగివుండి దానిలో పొట్టుగాని, కల్తీగాని వుండగూడదు. పప్పు వుడికేకాలము 30 నిమిషములకంటె హెచ్చుగా వుండగూడదు.

3. దిగువ తెలిపిన సివిల్ డిస్ట్రిక్టులనుండి మాత్రమే ఆఫరులు పంపవలెను: ఆయా సివిల్ డిస్ట్రిక్టుకు తెలియపరచిన మొత్తములకు ఆఫరులు పంపవలెను.

ఆఫరులు దిగువ సివిల్ డిస్ట్రిక్టుల నుండి కావలెను	టన్నులలో కావలసిన మొత్తములు ఆగస్టు	సెప్టెంబరు	అక్టోబరు
మదరాసు	Nil	25	25
నార్తు ఆర్కాటు	25	25	25
గుంటూరు	25	25	25
తూర్పుగోదావరి	25	25	25

ఈ మొత్తము దిగువ విధముగా సప్లయి చేయవలెను.

(a) మద్రాసు డిస్ట్రిక్టునుండి 50 టన్నులు రెండు సమానమైనట్లుగా (25టన్నులు సెప్టెంబరులోను 25 టన్నులు అక్టోబరులోను) రాయపురం స్టాకుడిపోకు సప్లై చేయవలెను.

(b) నార్తు ఆర్కాటు డిస్ట్రిక్టునుండి 75 టన్నులు మూడు సమానమైన నెలసరిలాట్లుగా రాయపురం, స్టాకుడిపోకు సప్లయిచేయవలెను.

(c) గుంటూరు డిస్ట్రిక్టునుండి 75 టన్నులు మూడు సమానమైన నెలసరిలాట్లుగా బల్లారి, స్టాకుడిపోకు సప్లయి చేయవలెను.

(d) తూర్పుగోదావరిజిల్లానుండి 75 టన్నులు మూడు సమానమైన నెలసరిలాట్లుగా బెజవాడ స్టాకుడిపోకు సప్లయి చేయవలెను.

4. రాయపురం, బల్లారి, బెజవాడ రైల్వే స్టాకు డిపోలకు ఎఫ్. ఓ. ఆర్. గా ఒక్కొక నికరం యింపీరియల్ మణానకు అనగా 82⅔ పౌనులకు అమ్మకముపన్ను, గోనెల ఖరీదుచేర్చి, మూడు నెలలకున్నూ, ఒకే రేటు తెలియపరచవలెను.

5. సప్లయిచేయబడు కందిపప్పు మచ్చు ¼ పడికి తక్కువకాకుండ, టెండరు మొగింపు తేదీకిముందుగా దిగువ సంతకము చేసినవారికి చేరునటు పంపుకొనవలెను. 1944 ఆగస్టు 25 వ తేదీన మ॥ 3 గంటలకు టెండర్లు మొగింపబడును.

6 మద్రాసు, పార్కుటౌను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పే మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద ధరావతు మొత్తము రు 250/-లు చెల్లించి సదరు చలానా రశీదును టెండరుతో జతపరిచి పంపవలెను. ఆధరావతు సొమ్ము తిరిగి వాపసు చేయబడును.

7. 1944 ఆగస్టు 26 వ తేదీన టెండర్లు తెరవబడును. టెండరుపొందిన టెండరుదారు, కంట్రాక్టుకు సక్రమముగా సెలవేస్టుటకు గాను రు 1000/-లు సెక్యూరిటీయివ్వవలెను.

8. తక్కువ టెండరును గాని మరియే టెండరునుగాని అంగీకరింపవలసిన బాధ్యత దిగువ సంతకము చేసినవారికి లేదు.

Park Town, Madras. 16-8-44. | FOOD CONTROLLER, M. & S. M. Railway.

గంటల పంచాంగం

తారణ సం॥ శ్రావణ బ॥ అమా॥ 1944 సం॥ ఆగస్టు 18 శుక్రవారం
సు॥ ఆ రా 1-1 ఆర్ద్రా రా 8-47 వర్జ్యం ప 8-37 మొ 10-21 వ.

భాద్రపదమాసము
శు॥ ప్రథమ ఆగస్టు 19 శనివారం
శ॥ ప్ర రా 2-45 మఘ రా 11-4 వర్జ్యం ప 9-55 మొ 11-40.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ శ్రావణ బ॥ అమా॥ శుక్రవారము

ఆంధ్రమహాసభ పరిస్థితులు

ఆంధ్రమహాసభకు లక్షమంది సభ్యులను చేర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ప్రధానకార్యదర్శి శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు మా పత్రిక ద్వారా చేసిన ప్రకటన (16 తేది ఆంధ్రపత్రికలో ప్రచురించబడింది) ఆంధ్రమహాసభయొక్క ప్రస్తుత నిస్సహాయస్థితిని సూచిస్తూవున్నది. కనీసం ఒక లక్షమంది సభ్యులను సమకూర్చవలసిందిగా ఆంధ్రమహాసభవారు తీర్మానించి ఎంత కాలమో జరిగింది. రమారమి మూడుకోట్ల ఆంధ్రులలో నుంచి ఒక్కలక్షమందిని సభ్యులుగా సంపాదించుకోడం ఆంధ్రమహాసభవంటి సంస్థకు శక్తికి మించిన విషయం కాదు. ఈ తీర్మానం జరిగినప్పటి నుండి కార్యనిర్వాహకు లీ సందర్భంలో ఏ పాటి శ్రద్ధాసక్తులను కనుబరచినప్పటికీ ఇప్పటి కెన్నడో మహాసభవారి ఆశయం ఫలించి వుండేదే. ముఖ్యంగా ఈ బాధ్యతను వహించవలసిన మహాసభ కార్యవర్గసభ్యులు గానీ, స్థాయి సంఘసభ్యులు గానీ, తమ బాధ్యతల నేమాత్రం నిర్వహించలేదు ప్రధాన కార్యదర్శి ప్రకటనే తెలియజెప్పుతున్నది.

రాయలసీమ క్షామనివారణకై శక్తి వంచన లేక సకాలంలో ధనధాన్యాదులను సమర్పించిన ఆంధ్రదేశం, అనేక ఉద్యమాలకు పిరివిగా తోడుపడిన ఆంధ్రదేశం, తల్లి సంస్థయైన ఆంధ్రమహాసభకు లక్షమంది సభ్యులను సమకూర్చ లేదనటం వింతగా తోచకమానదు. ఆంధ్రమహాసభయొక్క ప్రస్తుత కార్యనిర్వాహకుల నిష్క్రియాపరత్వమే ఇందుకు కారణంగాని ఈ లోపం దేశానికి అంటగట్టడానికి వీలులేదు.

'ఆంధ్రమహాసభ కార్యవర్గసభ్యులు, స్థాయిసంఘసభ్యుల మీద ఈ బాధ్యత హెచ్చుగా నున్న దనుటకు సందేహం లేదు. కాని వారిమూలకముగానే ఈపని జరుగవలె నని దేశ మెదురుచూడరాదు' అని ప్రధాన కార్యదర్శి అంటున్నారు. నిజమే; కాని, హెచ్చుబాధ్యతలను తలకు చుట్టుకొన్నవారు తమ బాధ్యతలను గుర్తించలేనప్పుడు, బాధ్యతల నెరిగివాటిని నిర్వర్తించగల వారికి సంస్థలో స్థాన మివ్వటం సబబు. ఏ సంస్థయొక్క జయాపజయాలకు గానీ, సక్రమ నిర్వహణానికి గానీ ఆ సంస్థ తాలూకు కార్యనిర్వాహకులే ఉత్తరవాదులు. మొదట, ఇక్కడ లోపరహితంగా చేసుకోలేనిది జనసామాన్యం యొక్క తోడ్పాటుకై ఎదురు చూచి ప్రయోజనంలేదు.

అత్యంత ప్రధానమైన రాజకీయసమస్యల పరిష్కారం దేశంలో ప్రస్తుతం జరగబోతూ వున్నది. బ్రిటిషు భారతదేశాల భవిష్యత్సంబంధమే గాక, భారతదేశంలోని వేర్వేరు రాష్ట్రాలయొక్క, సంఘాలయొక్క భవితవ్యం నిర్ణయించబడబోతున్నది. కాంగ్రెసు, లీగు నాయకుల సంప్రదింపులు ఫలించే యెడల భారతదేశంలోని ప్రస్తుత రాష్ట్రవ్యవస్థ మారి, నవీనసిద్ధాంతాల ప్రకారం రాష్ట్రనిర్మాణం జరగటానికి అవకాశ మేర్పడుతుంది. ఇటీవల కొత్తగా దేశంలో ఏర్పడిన పరిస్థితులను చర్చించి, ఆంధ్రమహాసభవారు తమ అభిప్రాయాన్ని ప్రకటించి వుండవలసింది. అందుకు బదులు ఆంధ్రమహాసభాధ్యక్షులింకా, మేనెలలో ఎన్నడో మద్రాసు ప్రభుత్వంవారు అధ్యక్షుని పేర పంపిన జాబు తమకు అందజేయబడ లేదని ప్రభుత్వంవారితో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తున్నారు. ప్రభుత్వం వారి సమాధానం నేరుగా అధ్యక్షులకు చేరకపోవడంలో లోప మెవ్వరిదో నిర్ణయించటం ప్రస్తుతం మా వుద్దేశం కాదు. కాని, అంతకంటె ముఖ్యవిషయమూ, దేశాని కంతటికీ సంబంధించిన విషయ మేమనగా, ఆంధ్రమహాసభవారి మెమోరాండముకు మద్రాసు ప్రభుత్వంవారు సమాధానం యిచ్చారు. రాష్ట్రంలోని ప్రధాన వార్తాపత్రికలన్నీ ఈ సమాధానాన్ని ప్రకటించినవి. సమాధానం పంపినట్టు ప్రభుత్వంవారు అంగీకరించారు. అంతేగాదు, ఆంధ్రమహాసభ కార్యదర్శి, కోశాధికారు లిరువురూ ప్రభుత్వ సమాధానం పైన తమ అభిప్రాయం ప్రకటించారు కూడాను ఇంత జరిగిన తరువాత అధ్యక్షులవారు—తమకు జాబు అందలేదన్న హేతువు పైన—ప్రభుత్వ సమాధానం వచ్చినసంగతే గుర్తించకపోవడం, గుర్తించి భవిష్యత్కార్యక్రమానికి గడంగకపోవటం అసాధారణంగా కనిస్తుంది.

ఆగస్టు 9 తేదీ అరెస్టులు

న్యూఢిల్లీ. ఆగస్టు 15: ఆగస్టు 9 తేదీన బొంబాయిలో జరిగిన కాంగ్రెసువాదుల అరెస్టులగూర్చి భారతదేశములోను, విదేశములలోను విమర్శలు గావింపబడియుండెను. ఈ విమర్శలు న్యాయమైనవి కావనియు, స్థితిగతులను అర్థము చేసికొనకపోవుటవల్ల గావింపబడిన పనియు అధికారవర్గులవారా రనుచున్నారు.

బొంబాయిలో రెండు ప్రదేశములకు వెళ్లి అచ్చట ప్రార్థనలు జరిపి 'క్విట్ ఇండియా' తీర్మానపూర్తిపాఠమును చదివి తరువాత ఒకగీతము పాడుట కనుమతియు సంగవలెనని కాంగ్రెస్ వారులు కొందరు పోలీసు కమిషనరుకు వ్రాసియుండుటచే క్విట్ ఇండియా తీర్మాన పఠనము కార్యక్రమములో నంతర్భాగము కాదను సూచన కాధారము లేదని వారనుచున్నారు. రెండు సంవత్సరముల క్రిందట అ. భా. కా. సంఘ సమావేశమునకును, తన్నాయకుల అరెస్టుకును కారణభూతమైన క్విట్ ఇండియా తీర్మానపఠనమునకు ప్రభుత్వమువారు అనుమతింపజాలక పోయిరనియు, కనుక ఈ అరెస్టులు న్యాయసమ్మతమైన ఉత్తరువును బుద్ధిపూర్వకముగా నుల్లంఘించినందులకు గావింపబడెననియు వారు చెప్పుచున్నారు. నేరములు 'లాంఛనమాత్రమైనవనుచో, అరెస్టులుగూడ లాంఛనమాత్రమైనవే' యనియు, అరెస్టయినవారు అసాయంత్రమే వదలివేయబడిరనియు వారనుచున్నారు.

బరోడా మహారాణి

బొంబయి, ఆగస్టు 16: బరోడా మహారాజుగారి రెండో భార్య, పితాపురం మహారాజుగారి మూడో కుమార్తె అయిన శ్రీమతి సీతాదేవిని ఘనవ. మహారాణీ సాహెబా అని పిలవవలెనని స్పెషల్ గెజటు ప్రకటన తెలుపుచున్నట్లు బొంబై పేపరుకు వార్త వచ్చింది. ఆమె పుట్టిన రోజు పుష్పవం మే 12 వ తేదీని జరుపుతారట!

నాయకులపై నిందారోపణలు

కమ్యూనిస్టుల చర్యలవివరం

గాంధీజీకి ఆంధ్రరాయబారం

ఏలూరు, ఆగస్టు 14: గాంధి, రాజేంద్రప్రసాద్, పటేల్ గార్లపై యుద్ధయత్నభగ్న నిందారోపణజేస్తూ కమ్యూనిస్టులు దేశంలో సాగించిన దుష్ప్రచారాన్ని, డాక్యుమెంటుల ఆధారంపై, గాంధీజీకి ఇటీవలి రాయబారంలో తెలియజేయడమైనదని ఆంధ్ర విద్యార్థి రాయబారవర్గ కార్యదర్శి శ్రీరామకుమార వర్మగారు తెలియజేస్తున్నారు. వారు మహాత్మునికి సమర్పించిన మెమొరాండంలోని అంశములను శ్రీ వర్మగారి విధంగా ప్రకటిస్తున్నారు:

కాంగ్రెసు-1942 ఆగస్టు అల్లరుల బాధ్యత

కమ్యూనిస్టు పార్టీవారు 1942 ఆగస్టు తదనంతరం జరిగిన అల్లరులకు కాంగ్రెసుకు సంబంధం లేదని ఒకచోట, కాంగ్రెసు నాయకత్వానికి అరాచకాలపూర్తి సంబంధం ఉందని మరొకచోట వ్రాస్తూప్రజలలో అనుమానాలకు శంకలకు తావిచ్చారు. ఇదుగు సదర్భంగా 1942 సెప్టెంబరు 3,4వారాలలో కమ్యూనిస్టుపార్టీ వారు బొంబాయిలో సమావేశమైనప్పుడు అధికారి యిచ్చిన రిపోర్టు వివరాలు "ప్రజాశక్తి" ప్రచురణ, 7 అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీ సమావేశం" అనే పేరుతో, ఆంధ్రదేశంలో వెలువడిన పుస్తకంలోని ఈక్రింది విషయాల నగ్గాలించారు.

"అఖిల భారత కాంగ్రెసు కమిటీలో రెండు మతాలున్నవి. మొదటి మతానికు చెందిన నెహ్రూ, ఆజాదులు ఫాసిస్టు వ్యతిరేకులు. రెండవ మతాలో గాంధీ, పటేల్, రాజేంద్రప్రసాద్ లున్నారు వీరు దేశరక్షణ కార్యాలకు భగ్నకరచడం ద్వారానే స్వరాజ్యం వస్తుందని హృదయపూర్వకంగా నమ్మినవారు. అఖిల భారత కాంగ్రెసు కమిటీలలో స్పష్టమైన కార్యక్రమమేదీ యివ్వబడనందున, అటుపిమ్మట జరిగిన ఘటనలన్నీ పట్టి అరాజకచర్యలే ననీ, కాంగ్రెసు నాయకత్వానికి, వీరికీ ఎట్టి సంబంధం లేదని కొందరు భావిస్తున్నారు.

"ఇది సరికాదు మొదటి రెండురోజులలో జరిగిన ఘటనలన్నీ పట్టి అరాజకచర్యలని చెప్పవచ్చు. కాని అటుపిమ్మట అదులో కొందరు ప్రవేశించి, వారికి స్పష్టమైన రూపయిచ్చారు. కాంగ్రెసు కమిటీలో రెండవమతానికి చెందిన రాజేంద్రప్రసాద్, పటేల్, గాంధీజీ మున్నగువారు నూచించిన స్వరూపమే దేశంలో వ్యాపించింది దీని ఎత్తుగడలు, రహదారీ సౌకర్యాలను భగ్నపర్చడం, ఉత్పత్తిని స్తంభింప చేయడం."

"ఈ పోరాటం రాజకీయజూదం," పి. జి. జోషీ, పొలిటికల్ సర్క్యులర్ నెం. 12 కమ్యూనిస్టు పార్టీసభ్యులకు మాత్రమే - అనేదానినుండి సంగ్రహించిన విషయాలు: "ఆంధ్ర, మలబార్ జిల్లాలలో కాంగ్రెసు వారులందరినీ యిదివరలో పంచమాంగ దళమని ప్రచారం చేశాము. డాక్యుమెంట్సు చూపించలేక పోయాము. రుజువు చేయలేకపోయాము. కాంగ్రెసు సోషలిస్టుపార్టీ వారిని, ఫార్వర్డు బ్లాకువారినీ పంచమాంగ దళమని ప్రచారం చేయాలి.

"సర్క్యులర్ నెం 3 - పార్టీ సభ్యులకు మాత్రమే" అనే దానిలో ఉదహరింపబడిన విషయాలు: "ఏయే గ్రామాలలో ఎంతమంది కాంగ్రెసువారు లున్నారు, వారిపలుకుబడి ఎటువంటిది, తగ్గించడానికి ఏమి చేయాలి? పూర్తి అడ్రసులతో పంపండి"

1937 సెప్టెంబరు కమ్యూనిస్టు పత్రికలో ఈ క్రింది విధంగా వ్రాయబడినది.

"సంస్కరణవాదులు, జాతీయవాదుల చేతులలోయున్న సంఘాలలో చేరి, వారితో నిత్యము పోరాటం సల్పుతూ, వారి పలుకుబడిని తగ్గించండి. వారిచేతులలో నుండి జనసామాన్యమును తప్పించి, కమ్యూనిస్టుపార్టీ వైపుకు మరల్చండి. గాంధీతత్వము బహిరంగముగా గాని, రహస్యముగా గాని, బలపర్చువారు పార్టీ నుండి తొలగింపబడుదురు."

దక్షిణ ఫ్రాన్స్

(1-వ పేజీ తరువాయి)

ర్సన్, అమెరికన్ సైనిక శాఖాధ్యక్షుడు జనరల్ సోమర్వెల్, కాన్సెకాను చూసి, అక్కడినుంచి బ్రిటిషు డిస్ట్రాయర్‌లో ఫ్రెంచి కోస్తాకు ప్రయాణమై వెళ్లారు. దండయాత్ర నిర్వహణవిధానం చర్చిలుకు అధిక సంతృప్తి కలిగించింది.

జర్మన్ ప్రకటన

దక్షిణ ఫ్రెంచి కోస్తాలో మిత్రసేనలు కాలూని నిల్వడానికి అనేకచోట్ల ఆధారం దొరికిందని జర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది శత్రువిమాన వాహక దళాలను జర్మన్ రిజర్వుదళాలు ప్రతిఘటిస్తున్నట.

మహాత్ముని పంథా సరియైనది

ఎన్. వి. గాడ్గిల్ గారి ప్రకటన

పూనా, ఆగస్టు 16: "ప్రతిష్టంభనము నంతమొందించుటకు ప్రస్తుతము అత్యవసరము. యుద్ధం జరుగుచున్నప్పుడే భారత స్వాతంత్ర్య సమస్యకు జయప్రదముగా పరిష్కారింప వీలగును. ప్రతిష్టంభనము యుద్ధం ముగియువరకు నుండుచో బ్రిటిష్ వారేమిచ్చిన దానిని మనము పుచ్చుకొనవలసియుండును. ఈ దృష్టితో నాలోచించుచో మహాత్ముని పంథా సరియైనదే' అని పూనా విద్యార్థుల యిష్టాగోష్ఠిలో నుపన్యసించుచు మహారాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడగు ఎన్. వి. గాడ్గిల్ గారు ప్రకటించిరి. సభకు 8 వేలపైగా విద్యార్థులు వచ్చియుండిరి. సుప్రసిద్ధమహారాష్ట్ర కాంగ్రెస్ నాయకుడగు సేనాపతి బాపట్ గారుగూడ సభలో ఉపన్యసించిరి

అ. ప్రె.

ఎమ్. ఎన్. రాయ్‌గారి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 16: రా బోవు గాంధి జిన్నా సమావేశమునగూర్చి ఎమ్. ఎన్. రాయ్‌గారొక ప్రకటన గావించుచు ఈ నాయస లిరువురు చేసికొను ఒడంబడిక రాజ్యాంగ ప్రతిష్టంభనము నంతమొందించునని ఆశించుచున్నారుగాని అట్లు జరుగనేరదని చెప్పుచున్నారు. జిన్నాగారు మహమ్మదీయు లందరిపక్షమున మాట్లాడగలవాడుకాడని కాంగ్రెస్ వారును, హిందూసభవారును చెప్పుచుండిరి. మహాత్ముడు మాత్రము యావద్భారతదేశ నాయకుడని అంగీకరింపబడుచుండెను. కాని మహాత్ముడు యావద్భారతదేశ పక్షమున మాట్లాడగలవాడుకాడని యిప్పుడు స్పష్టమైనది. హిందువులుగాని కాంగ్రెస్‌లో నందరుగాని మహాత్ముని సూచనల నామోదింపలేదు. చాలామంది కాంగ్రెస్ ప్రముఖులు మిత్రవాదులు మహాత్ముని సూచనలకు ప్రాతికూల్యము నెల్లడించిరి. మహాత్ముడు హిందువుల పక్షమున మాత్రమే మాట్లాడగలడని యింతవరకు జిన్నాగారనుచుండిరి. కాని ఆయన హిందువుల పక్షమున మాట్లాడజాలడని యిప్పుడు స్పష్టమైనది. కనుక గాంధితో ఒడంబడికకు జిన్నా యొక్క ప్రాముఖ్య మొసంగక పోవచ్చును. గాంధి-జిన్నాలకు ఒక ఒడంబడిక కుదిరిన యెడల అది కాంగ్రెసును, హిందువులను బంధింపజాలదు. కనుక గాంధి-జిన్నా ఒడంబడికల్ల రాజ్యాంగ సమస్య పరిష్కార మనునది ఆశలు పెట్టుకొనుట నిరుపయోగము' అని రాయ్‌గారనుచున్నారు. అ. ప్రె

రష్యా యుద్ధం

1-వ పేజీ తరువాయి

వారే సప్లయి చేస్తున్నారనిన్నీ ఇంకా చాలా సామగ్రులు జరూరుగా కావలసియున్నవనిన్నీ ఆ ప్రకటనలో కలదు.

వార్సానగరానికి ఒక పరిసర ప్రాంతంగాఉన్న ప్రాగా అనేఊరు విస్చులా నది కుడియొడ్డున ఉంది ప్రాగాకుతూర్పుగా జర్మనులు నేడుదయం తిరిగి విజృంభించారు. జర్మనులను తీవ్రంగా యెదిరించి రష్యనులు తరిమివేశారు. ఈపోరాటంలో రష్యనులు ఆస్రో అనే గ్రామాన్ని విడనాడుకోవలసి వచ్చింది.

స్కోపు నగరానికి పడమరగా ఉన్న పెట్సేకికి వాయవ్యంగా రష్యనుసేన చాలా జయప్రదంగా పోరాడి ముందంజ వేసి 70 గ్రామాలను ఆక్రమించింది. ఆక్రమించిన గ్రామాల్లో ఒక రైలుస్టేషను ఉంది. పిల్వా అనే ఊరును రష్యనులు ఆక్రమించారు. ఈ పోరాటంలో జర్మనులకు చాలా నష్టం కలిగింది.

పాల్లీకి పడమరగాను వైరృతిగాను రష్యను సేన తీవ్రయుద్ధం చేసి శత్రువును తరిమివేసింది.

ఆగస్టు 15 తేదిని అన్ని రంగాలలోను జర్మనుల తాలూకు 66 విమానాలు 118 టాంకులు నాశనమైనాయి.

ఇటలీ యుద్ధం

1 వ పేజీ తరువాయి

పేరుతో ఒక క్రయిస్తవ సంఘమువారు చాలా గుప్తంగా నిరాడంబరంగా ప్రజాసేవచేస్తు గాయపడిన జనానికి చాలామందికి ఈ నగరంలో చికిత్సలు, ఉపచారాలు చేస్తున్నారు.

ఇక్కడ నదిని మిత్రసేనలు దాటకుండా నిరోధించాలని జర్మనులు చాలా మెలకువగా అయత్తమై యుంటున్నారు. ఫ్లారెన్సనగరానికి ఇరు పార్శ్వములందు ఉన్న జర్మను సైనికస్థావరములమీద బ్రిటిషు అమ్మకు సైన్యం ఫిరంగులు కాలుస్తోంది. ఫ్లోరెన్సకు పశ్చిమంగా 5 మైళ్ళ దూరంలో పున్న సిగ్నా ప్రాంతంలోని జర్మనులకు ఊపిరి సలుపకుండా మిత్రసేనలు తమ టాంకులను, ఫిరంగులను ప్రయోగిస్తున్నాయి.

శ్రీ స్వామినాథన్ కేసు

రాజమహేంద్రవరము, ఆగస్టు 15: శ్రీటి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. కె. అచ్యుతరామయ్యగార్లమీద లేబడిన క్రిమినలు కేసులో తూర్పుగోదావరిజిల్లా సెషన్సజడ్జి జనాబ్ సయ్యద్ ఖాదిర్ మహమ్మద్ నాయనారు సాహెబు బహద్దరుగారు ఆర్గురు ప్రాసిక్యూషన్ సాక్షులను, మున్సరు పోలీసు కనిస్టేబులను, ఒక పాపుశాస్త్రిని, ఒక పాపుశాస్త్రిగుమాస్తాను, శ్రీ మాటూరి ఉమామహేశ్వరరావుగారిని విచారించిరి. తమకు డిసెంబరు 1941 లో స్వామినాథన్ గారు వక మోటారుకేసులో 15 రూపాయల జరిమానాను విధించిరనియు, ఆ సొమ్మును తక్షణమే జాయింటు మేజస్ట్రేటు స్వామినాథన్ గారికి చెల్లించితిమనియు శ్రీ మాటూరి ఉమామహేశ్వరరావుగారు సాక్ష్యమిచ్చిరి.

శ్రీ స్వామినాథన్ గారి న్యాయవాది శ్రీ రావు బహద్దర్ అవసరాల రామారావుగారు క్రాసు పరీక్ష చేయగా జరిమానా సొమ్మును డిశంబరు 29 తే తీర్పు చెప్పగానే జాయింటు మేజస్ట్రేటుగార్కి పారిబంగా వద్ద చెల్లించితిమనియు 2 వ ముద్దాయి సంతకముచేసి వైఅర్డరు రశీదును డిసెంబరు 22 తేదీని జాయింటు మేజస్ట్రేటు ఆఫీసులో తమ గుమాస్తాకు యిచ్చెనని తమ యీ వికరములను తమ డైరీలో డిసెంబరు 20, 22 తే వ్రాసితిమనియు సాక్షిచెప్పెను. ఇంకను క్రాసుపరీక్ష చేయగా డిసెంబరు 20 తే డైరీలో వ్రాసిన వ్రాతలు తరువాత పోలీసు క్లబ్బులో కూర్చుని వ్రాయలేదని సాక్షిచెప్పెను. 14 తే ఆ ఖరుకు 35 ప్రాసిక్యూషన్ సాక్షులను శేషన్సజడ్జీగారు విచారించిరి.

16 వ తేదీ విచారణ

రాజమహేంద్రవరము, ఆగస్టు 16: శ్రీజి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్, శ్రీ కూచి అచ్యుతరామయ్యగార్లమీద లేబడిన క్రిమినలు కేసులో నిన్న ప్రాసిక్యూషన్ పక్షమున తొమ్మిదిమందిసాక్షులను తూర్పుగోదావరిజిల్లా శేషన్సజడ్జిజనాబ్ సయ్యద్ ఖాదిర్ మహమ్మద్ నాయనార్ సాహెబు బహద్దరుగారు విచారించిరి. 4 గురు జట్కాతోలువారిని, 2 పోలీసు కనిస్టేబులును హెడ్ కనిస్టేబులును శ్రీయుతులను ముంగ్రు పట్టాభిరామయ్య, బద్దిరెడ్డెమ్మగార్లను నిన్న ప్రాసిక్యూషన్ సాక్షులుగా విచారించిరి. (స్వ. వి.)

ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనెట్ మెంబర్ల ఎన్నిక

గుంటూరు, ఆగస్టు 15: సెనెట్ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నుకోబడిరని ఆంధ్రవిశ్వవిద్యాలయ రిజిస్ట్రారుగారు ప్రకటిస్తున్నారు: హెడ్ మాస్టరు ఎ. లక్ష్మీనారాయణ బి. ఎ యల్. టి. (ఎలమంచిలి) భూస్వాములు రావ్ కుమారరాయ అప్పారావుపమ్మపాలెం జమీందారు కాళహస్తిపానుగంటి వెంకటశేషాచలపతి రాయనింవారు(లింగసముద్ర జమీందార్, కాళహస్తి), విద్వాన్ ఎ. ఆరణాచలశాస్త్రి (విజయనగరం, మహారాజా సంస్కృత కాలేజి తెలుగు ఉపన్యాసకులు) 1944 అక్టోబరు మొదటి తేదీనుంచి 3 సంవత్సరాలు వీరి సభ్యత్వకాల పరిమితి.

ఇచాంగు ముట్టడి: చైనాసేనల విజయం

హెంగ్యాంగు చుట్టు పోరాటం

చుంకింగు, ఆగస్టు 16: హాంకో నగరానికి ఎగువగాఉన్న ఇచాంగు పట్టణాన్ని చైనాసేనలు ముట్టడించి తీవ్రంగా పోరాడుతున్నాయి అనేకచోట్ల జపానుసేనలను చేదించి ముందుకు చొచ్చుకొని పోగల్గినవి. యాంగ్సీ నదిమీదఉన్న ఇచాంగు చాలా ముఖ్యమైన ప్రదేశం. యాంగ్సీనదిమీద జరిగే రవాణాలకు ఇక్కడినుంచి సులభంగా అరికట్టవచ్చు. మధ్యచైనాలోని, హునాన్ హుబాన్, జెహాన్ పరగణాలకు యీనదిమీదుగా ఇంచాంగు ద్వారా నావలు పోవాలి. ఇక్కడ ఒక పెద్ద విమానాశ్రయంకూడా ఉంది. ఇది జపానువారి ఆక్రమణలో ఉండడమే కాకుండా వారికి చాలా బలమైన స్థావరంగా ఉంది. చైనాసేనలు యాంగ్సీనది ఉత్తరపు ఒడ్డునను, దక్షిణపు ఒడ్డునను పురోగమించి ఇచాంగు నగరంమీదకు పోతున్నాయి.

హునాను రాష్ట్రంలోని హెంగ్యాంగు నగరాన్ని తిరిగి చైనాసేనలు తీసికోవలెననే సంకల్పంతో నగరం వెలుపల నుంచి పోరాటం సాగిస్తున్నాయి. కాని నిన్నటిదినం చైనాసేనలు సాధింప గల్గినదేమీలేదు. చైనాలో పనిచేస్తున్న అమెరికను విమానదళము యాంగ్సీ నదీ ప్రాంతం మొదలుకొని ఫార్మోసా దీవి వరకును, చైనా-బర్మా సరిహద్దులలోని సాల్వీను రంగం వరకున్నూ విస్తారంగా విమానదాడులను జరుపుతూ శత్రువును అరికట్టడంలో చైనాసేనలకు చాలా తోడ్పడుతూ ఉంది.

మదరాసు కాంగ్రెసువాదులు

మదరాసు, ఆగస్టు 16: సి. ఎస్. ముత్తురంగమదల్యారు యిట్లు ప్రకటించుచున్నారు:—

మదరాసు మహాజనసభకు చేసు ఏర్పాటుచేసిన కాంగ్రెసువారుల యిష్టాగోష్ఠి సభకు 60 మంది వచ్చిరి. రాజగోపాలాచారిగారు సాంఘిక పరిష్కార సూచనగూర్చియు, గాంధి-జిన్నా సమావేశం గూర్చియు, నిర్మొగమాటంగా చర్చ జరిగెను. అందరు గాంధిగారి నాయకత్వము నందు విశ్వాసం ప్రకటించిరి.

కాగితం ఉత్పత్తి ఆర్డరు

కాకినాడ ఉత్పత్తి కంట్రోలు ఆర్డరు ఈవారం గజిటులో ప్రకటించబడింది. అన్నిరకాల కాగితం ఉత్పత్తికి యిది వర్తించును.

హిందుపురంలో 28 ప్లేగు చావులు

మదరాసు, ఆగస్టు 17: హిందుపురంలో 13 తే స్థితికి ప్లేగు జాడ్యం 40 మందికి వచ్చి 28 మంది చనిపోయిరని 6630 మందికి టీకాలు వేయబడెనని ప్రభుత్వంవారికి రిపోర్టువచ్చింది. 2 హెల్త్ ఇన్‌స్పెక్టర్లు అదనంగా నియమింపబడి ప్లేగు నివారణకై గాసుఫ్యూమిగేషను జరిపించుచున్నారు. జాడ్యంతగిలిన యిండ్లను పరిపుష్టం చేస్తున్నారు. ప్లేగు బయటనుంచి ఆవూరు వచ్చినట్లు చెప్పుటకు సదర్భనము లేకులేవు.

గుంటూరులో కలరా

ఈ నెల 5 వ తేదీ సరికి కలరా గుంటూరులో 11 మందికి వచ్చి ఎవ్వరు చావలేదనియు, మదరపల్లిలో యిద్దరికివచ్చి చనిపోయినారనియు రిపోర్టువచ్చెను.

క్షయాసుపత్రి

అన్నాపిల్లైవిధిలో క్షయరోగశాల ఏర్పాటుకు 1944-45 బడ్జెటులో క్షయరోగ నివారణార్థమై ఏర్పరచిన లక్ష రూపాయలలో కొంత భాగమును వ్యయపరచు విషయమై కమిషనరుగారు గావించిన సూచనలను కార్పొరేషను హెల్త్ కమిటీవారు చర్చించి ఆమోదించిరి. ఎక్సరే యంత్రం రూ 20 వేలు పెట్టి కొనుటకును తదితర పరికరములు కొనుటకును, అవసరమైన నిబ్బందిని ఏర్పరచుటకు వ్యయమును మంజూరు చేసిరి ఈ వైద్యశాలలో జరుగు పనిని బట్టి నగరంలోని ఇతర ప్రాంతంలో యిట్టి చికిత్సశాలలు ఏర్పరచు విషయమై ఆలోచించుటకు తీర్మానించబడెను.

మదరాసు నగరంలో కార్పొరేషను వారు నిర్మాపదలచిన క్షయరోగాస్పత్రి కనువనుజాగానున్నిన్న సాయంకాలం మేయరు హెల్త్ఆఫీసరు డా. పి. వి. బెజమిను గారికి చూపిరి. బె

ఫోన్: 31449. Grams: 'Goelfriend'.

తగిన వ్యాపారమా?

సుప్రసిద్ధమయిన పురాతన సంస్థయగు

గోయెల్ బ్రదర్స్ అండ్ కో., లిమిటెడ్.

నవ్‌సారి ఛేంబర్స్, ఫోర్టు, బొంబాయి.

వారిని సంప్రదింపుడు.

లేడీ అండ్ ఫార్వర్డ్: దూది, వెండి బంగారం, మిరియాలు (Black-Pepper) వగైరాల డీలర్లు.

బొంబాయివ్యాపారపు డెయిలీరిపోర్టు, వ్యాపారమరతులు తెప్పించుకొనుడు.

జాగ్రతగా వుండండి

...కొంతమంది వర్తకులు ఆఫ్‌గన్ స్నో ఖాళీ బుడ్లను పోగుచేసి, వాటిని యేదోనాశి రకంస్నోతో నింపి ఆఫ్‌గన్ స్నో అని అమ్ముతున్నారు. ఈ అక్రమ అభ్యాసమునుండి మిమ్ము కాపాడుటకు సాధారణంగా గాజుబుడ్లను ప్రత్యేక కార్టన్సుతో ప్యాకుచేసి, యిప్పుడు నలుపు, తెలుపులో మా ఇ. ఎస్. పి. సీలు, బొమ్మలో చూపిన మాదిరి అంటించుచున్నాము. ఆఫ్‌గన్ స్నోను కొనేటప్పుడు యీ సీలు, ప్యాకింగు కదల్చకుండా వున్నది లేనిదీ చూచి మరీకొనండి.

Manufactured by: E. S. PATANWALA, BOMBAY. 12. SOLE AGENTS:

PATANWALA LTD.
BOMBAY. 3.

ఛాయ్... ఛాయ్...

వంటయింటి సంగీతం మళ్లీ వినబడుతున్నది

దక్షిణ భారతపు వంటయిళ్లలోనుంచి నిరుత్సాహం, నిశ్శబ్దం పోయినది కామధేనుకు అభినందనాలు—పిండివంటల సంగీతాలూ, వంటల గానం గాలిలో వ్యాపిస్తున్నవి సంతోష దాయకాలయిన లడ్డు, జాంగిరీ, పేణీ, ఉప్పపిండి, సేవియూ, బజ్జీ మవ మనసును తృప్తిగా రుచిం తాము. కామధేను వీటిని చక్కగా తయారుచేస్తుంది. దీనిలో నెమ్మలేదు, వాసనలేని వంటసాగరం. కామధేను శుభ్రంగా ఉంటుంది. చేతితో తాకబడదు. 4 గ్యాలనులు 10 పౌనుల, 5 పౌనుల టిన్నులలో సీలుచేయబడి అమ్మబడుతుంది. నెయ్యికన్నా, వెన్నకన్నా చౌక. అయినా, కామధేను పదార్థాలకు రుచిని కలిగించడంలో వాటికేమీ తీసిపోదు.

మంచి వండువారు కోరేది

కామధేను

వనస్పతి

తయారుచేయువారు:

పెట్టూరు కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్

పెట్టూరుడాం — దక్షిణ ఇండియా

KVK 2 TG

మేనేజింగు ఏజంట్లు:—శేషశాయి బ్రదర్సు లిమిటెడ్, తిరుచినాపల్లి.

సోల్ సెల్లింగుఏజంట్లు: ఎలైడ్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్, 120 ఆర్మీనియన్ వీధి, మదరాసు.

గాంధి - వేవెల్ లేఖలు

1 వ పేజీ తరువాయి

భారంపడకుండా, జరగాలనే మరతుతో

(2) భారత సమస్య పరిష్కారం కావాలని బ్రిటిష్ ప్రభుత్వం ఆతురపడుచునే యున్నది. మీరు గావించిన సూచనల సాధారణంగా తీసుకొని రాయబారములు సాగించుటకు మీ సూచనలు అంగీకారముగాలేదు. జులై 28 వ తేదీన కామన్స్‌సభలో అమెరీ ప్రకటనవల్ల ఈ విషయం మీరు గ్రహించియుందురు. 1942 లో క్రిప్స్ ప్రతిపాదన లిప్పుడు మౌలానా అబుల్ కలాంఆజాద్ గారు గావించిన ప్రతిపాదనలకు మీరు ఇప్పుడు గావించిన ప్రతిపాదనలకు చాలా సామ్యం వుంది. అప్పుడు బ్రిటిష్‌ప్రభుత్వం ఎందుకు నిరాకరించిందో ఆ కారణాలవల్లనే నేడున్నూ నిరాకరిచుటలనే వస్తుంది.

3 వివరముల లోనికి పోకుండా, ఆ సమయంలో బ్రిటిషుప్రభుత్వంవారు స్పష్టపరచిన దాని నిక్కడ తెలియజేస్తున్నాను.

(ఏ) భారతజాతీయాంతర్గతమైన ప్రధాన పక్షములు యావత్తూ ఒక రాజ్యాంగాన్ని ఆమోదించినట్లయితేనూ, బ్రిటిషుప్రభుత్వంతో రాజీ ఏర్పాటులు పరిష్కారం చేసుకునేట్లుంటేనూ, ఈ రెండు మరతులకు లోబడి యుద్ధానంతరం భారతిస్వాతంత్ర్య ప్రదానం జరుగుతుంది.

(బి) యుద్ధం ముగియక పూర్వమే రాజ్యాంగ చట్టంలో మార్పుచేయడం అసంభవం. అట్టిమార్పు జరిగితేనే గాని, కేంద్రభుత్వ బాధ్యత కలిగి వుండెడి జాతీయప్రభుత్వం స్థాపించటానికి వీలులేదు

భారతదేశంలోని మైనారిటీలయొక్కయు, నిమ్నజాతులయొక్కయూ హక్కులను కాపాడుటయున్నూ, భారత సంస్థానాలపట్ల తమ సంధి బాధ్యతలను పోషించుటయున్నూ ఈ మరతుల ముఖ్యోద్దేశం.

(4) పైమరతుల ననుసరించి, ప్రస్తుత రాజ్యాంగవిధానంక్రిందనే, తాత్కాలిక ప్రభుత్వమును ఏర్పాటుచేయుటలో సహకారం చేయవలసిందని బ్రిటిష్‌ప్రభుత్వం భారతనాయకుల నాహ్వానించింది. యుద్ధము ముగిసేవరకూ సైనిక, రక్షణ బాధ్యతలను ఇతర ప్రభుత్వబాధ్యతలనుండి వేరుచేయడానికి వీలులేదు అని స్పష్టంచేస్తున్నాను. యుద్ధం ముగిసి, కొత్త రాజ్యాంగవిధానం ఏర్పడే అమలులోకి వచ్చేవరకూ, బ్రిటిష్ ప్రభుత్వం, రాజప్రతినిధి అన్నివిషయాలపైనా పూర్తి బాధ్యత కలిగివుండాలి. యుద్ధవ్యయం విషయమై, బ్రిటిష్ ప్రభుత్వానికి, భారతప్రభుత్వానికి ఒడంబడిక యున్నది. ప్రస్తుతి ఆర్థిక విషయాలు, తిరిగి చర్చించుటకు ఈ రెండుప్రభుత్వాలలో ఏదైనా ఒక ప్రభుత్వం ఈ సమస్యను లేవదీయాలి.

(5) ఈ పరిస్థితులలో మీరు గావించిన సూచనలపై, చర్చించుట నిరుపయోగం అని స్పష్టమే.

కాని హిందువులు, ముస్లింలు, తదితర అల్పసంఖ్యాకుల నాయకుల సహకారంతో ప్రస్తుతఆలములోవున్న రాజ్యాంగచట్టాన్ని అనుసరించి తాత్కాలికప్రభుత్వం ఏర్పడినట్లయితే, ఎంతైనాసాధించవచ్చు. ఇట్టి తాత్కాలికప్రభుత్వం జయప్రదంగా పనిచేయవలెనంటే, ముఖ్యు హిందువులు, ముస్లిములు, తదితర అల్పసంఖ్యాకవర్గాల ముఖ్యులు కొత్త రాజ్యాంగనిర్మాణ విధానంపై ఏకాభిప్రాయం కలగాలి. ఇది భారతీయులకు సంబంధించిన విషయమే. భారతనాయకులు ఒక అంగీకారానికి వచ్చేంతవరకూ ఈ విషయమై నేను ఏమీచేయలేననుకుంటాను. అల్పసంఖ్యాకసమస్యలు కుదురుచైనవి గావని మీకు జ్ఞాపకం చేయనిడు. అవి వాస్తవరూపమైనవి. సహనం, సమాధానంవల్లనే అవి పరిష్కారం కాగలవు.

(6) యుద్ధం ముగిసి, నూతనరాజ్యాంగం ఏర్పడేవరకు ఈ తాత్కాలిక ప్రభుత్వమే పనిచేస్తుంది. ఈ కాలవ్యవధి ఎంత అనే విషయం, ఈ రాజ్యాంగవిధాన నిర్మాణం విషయమై ఒడంబడిక కుదురుటకు ఎంతకాలం పడుతుంది అనే విషయంపైన ఆధారపడియుంటుంది. భారతనాయకులు అందుకుగాను సహకారం చేయడానికి అంగీకరించినట్లనే ఈ నూతనరాజ్యాంగం విషయమై ఎందుకు పని ప్రారంభించకూడదో నాకు కారణం కన్పించడంలేదు. నూతన రాజ్యాంగనిర్మాణవిధానం గురించి వారొక అంగీకారానికి వస్తే యుద్ధం అయినతరువాత ఆఖరుసిగ్గుగూటకు రావడానికి, బ్రిటిష్ ప్రభుత్వంతో ఒడంబడికకు రావడానికి, అనవసర కాలయాపనలేకుండా పోతుంది. అక్కడకూడా భారతఅంతా నాయకులపైనే వుంది.

భవదీయ విధేయుడు,

వే వెల్.

బెర్లిన్, ఆగస్టు 16: సంయుక్త రాష్ట్రాలు అసెంబ్లీ స్పీకరు శ్రీ ఫ్రుయ్ పత్రికాదాపగారి ఆరోగ్యమునగురించి భోగట్టా తీసుకొనగా వారు గోంజలోజుకు తీసికొనిపోవుచున్నట్లు తెలిసింది. వారిని ఆరోగ్యాన్ని బట్టి విడుదలచేయు విషయంలోగాని, లేక లక్నోకు బదిలీచేయు విషయంలోగాని ప్రభుత్వమువారు ఎట్టి నిర్ణయానికి రాలేదు.

ధాన్య సేకరణవిధానం లోని లోపాలు

ఏలూరు రైతుసభలో తీర్మానాలు

ఏలూరు, ఆగస్టు 13: ధాన్య సేకరణ విధానంలోగల లోపాలను విమర్శిస్తూ, ప్రభుత్వంవద్దకు ఈ జిల్లా, ప్రక్కజిల్లాల రైతులపక్షాన రాయబారం పెట్టగలనని నేడు లాండ్‌మార్టుగేజ్ బ్యాంకు భవనంలో జరిగిన ఏలూరు తాలూకా రైతు సమావేశంలో తీర్మానించారు. సభకు జిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ కలగర నాగభూషణంగారు అధ్యక్షత వహించారు. ఈ క్రింది తీర్మానములు సభవారిచే ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

ధాన్యమునుగాని, బియ్యమునుగాని తన వీలు వెంబడిని గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసరు గారికిచ్చు హక్కును, రయితునకు తొలగించి ఆ విషయము నిర్ణయించు అధికారం గ్రెయినుపర్చేజింగు ఆఫీసరు గారికే యిచ్చుచూ 14-7-44 న ప్రభుత్వమువారు జారీ చేయించిన ఉత్తర్వులు రైతునకు చాల హానికరముగ నున్నవనీ, అని వెంటనే రద్దుచేసి, రైతు బియ్యమును యిచ్చెద నన్నపుడు బియ్యమునే తీసికొనునట్లు ఉత్తర్వులను సవరింపవలెనని, రైతు వద్ద ధాన్యమును రిక్విజిషన్ చేయునపుడు, రైతుయొక్క నిత్యావసరములకు అనగా కుటుంబఖర్చులు, వ్యవసాయపు ఖర్చులు, వగైరాలు గమనింపకుండా రైతువద్దనున్న ధాన్యమును రిక్విజిషన్ చేయుట అక్రమమనియు, పైన చెప్పబడిన రైతు అవసరము లన్నిటికిని, అతనికి కావలసిన ధాన్యమును వదలివేసి, మిగతా ధాన్యమును మాత్రమే అవసరమైన ఎడల రిక్విజిషను చేయునట్లు, ధాన్యసేకరణ విధానం మార్పు చేయవలెను.

ధాన్యసేకరణ విధానములో, పంటకోయుట, నూర్చుట విషయంలో, అధికారుల ఉత్తర్వులు లేనిదే చేయరాదు. క్రొత్తగా ప్రభుత్వమువారు గావించిన ఉత్తర్వులు రైతునకు మిగుల హానికరము రైతు తన పొలమంతటిని, అదనపుబట్టి, కోత వగైరాలు జరుపుకొనవలసియనిచో, పంటసమూలముగా నాశనమై రైతు విపరీత కష్టనష్టములకు పాల్పడును. వ్యవసాయం విషయములో రైతునకు సంపూర్ణ స్వేచ్ఛ యివ్వవలయును. ప్రభుత్వమువారు ధాన్యమునకు నిర్ణయించిన ధరలో రెండు మణుగుల ధాన్యము బస్తా 1-కి సంచి ఖరీదుక్రింద రు 1-0-0 చొప్పున మినహాయించి, ధాన్యం బ॥ 1-కి రు. 10-8-0 మాత్రమే రయితునకిచ్చుచున్నారు. అట్లుగాక రిక్విజిషను సమయములో నున్న మార్కెటు ధర ప్రకారం సంచి ఖరీదు మినహాయించవలెను. ప్రస్తుతం సంచి ఖరీదు రు. 0-8-0 లేక 0-10-0 కంటె హెచ్చులేదు, కనుక రు. 1-0-0 మినహాయించుట అక్రమమని రయతు సంచితో యిచ్చెదనని చెప్పిన యెడల ప్రభుత్వమువారు అంగీకరించి, సంచి ఖరీదు మినహాయించకుండా, సొమ్ము రైతునకు యిప్పించవలెను.

రైతు జీవితావసరములకు వ్యవసాయ ఖర్చులకు కావలసిన వస్తువుల ధరలన్నియు, విపరీతముగా పెరిగిపోయినందున, రైతునకు బస్తా ధాన్యమునకు కనీసం రు 12/-చొ గిట్టునట్లు ధాన్యం ధర నిర్ణయింపవలెను. రైతులకు కావలసిన వ్యవసాయపనిముట్లు పట్టాలు యింకనూ విరివిగా లభింపజేయవలయును. తక్కావీ బుణముల ఘారములు, సప్లయికానందున, బుణములు సకాలములో యివ్వబడుటలేదు. సదరు ఘారములు వెంటనే సప్లయిచేసి, బుణములు సకాలములో యిచ్చునట్లు అధికారులు చర్యతీసికొనవలెను.

కంట్రోల్ ఆర్డర్ రద్దుగావలెను

తెనాలి, ఆగస్టు 15: ఆహార ధాన్యాల కంట్రోల్ ఆర్డర్ రద్దుకావలెనని నిన్నటి ఆవసర సమావేశంలో ఆంధ్రరాష్ట్ర రైతు సంఘము (రిజిష్టర్డు) తీర్మానించింది. సభకు శ్రీ గోగినేని పంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు.

ముందుగతి ఆలోచించాలి

రైతు సంఘాల కర్తవ్యం

ఘంటశాల, ఆగస్టు 14: ముప్పుమందు రైతుల కర్తవ్యాన్ని గూర్చి ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షులు శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్యవారు ఇలా వ్రాస్తున్నారు: ఆరు మాసములకు గాని పట్టరాదు. కొన్ని గ్రామాలకితి చూస్తే భయంగా ఉన్నది. తమకు కావలసిన ఒక ధాన్యం తీసుకపోవడమే గాని ప్రజల బాగ్యత ధాన్య సేకరణ అధికారులకు పట్టినట్లు లేదు. యథార్థస్థితి తెలిసికొని గ్రామ సేవకులు అధికారులకు తెల్పవలె. రైతుసంఘాలు అంకోశన సాగించాలి. సేకరణధాన్యం ధర విషయం ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి.



నాలుగు యేళ్ళ క్రింద డబ్బాలు, పీపాలు కొల్లలుగా వుండేవి

ఇదివరకు ప్రపంచంలో కిరసనాయిలు డబ్బా ఎంతమంది ప్రజలకు ఉపయోగకారిగా వుండేదో లెక్కలేదు. దానితో సమానంగా ఉపయోగపడినది మరొకటిలేనేలేదు. భారత పరిశ్రమల నిమిత్తం కిరసనాయిలును తెచ్చిన తరువాత 40 గాలనుల పీపాకూడా ఎన్నోవిధాల ఉపకరించేది. ఇంతకంటె అత్యవసరమైన పనులకు ఈనాడు ఉక్కుకావలసివుంది. ఈ ఉక్కుతో టాంకులనేమి, తుపాకి తూటాగొట్టాలనేమి, నౌకలనేమి తయారు చెయ్యాలి. డబ్బాలను, పీపాలను ప్రజలు జాగ్రత్తపరిచి, తిరిగి ఉపయోగించడానికి వాటిని వెంటనే పంపినట్లయితే, శత్రువులను ఓడగొట్టడానికి ప్రధానపాత్రవహించగలరు. భారతదేశంలోని అన్నిగ్రామాలలోని, పట్టణాలలోని మాకాతాదారుల సమస్త అవసరాల నిమిత్తము బర్మా-షెల్‌వారు మంచి రోజులురాగానే తిరిగి డబ్బాలను, పీపాలను సప్లయిచేస్తారు.

బర్మా - షెల్ వారి ప్రకటన

BSGK 68

నేలకొంది జనులు అనవసరంగా నులబడ్డం, పైత్యం, రివటజబ్బులతో బాధపడుతారు. అందుకన్న వారిత్తి తగ్గిపోతున్నది. పొట్టలో వాతనమవుతున్నది. వారికి తరుచుగా తలనొప్పి వస్తూవుంటుంది. శరీరంలో నీరసం, మనస్సులో అసంతృప్తిదిగుతూవుంటాయి. ఇదంతా శరీరంలో వుండే అపరిశుభ్ర పదార్థములు యిక్కడ రక్తంలో అడ్డుకుంటూ వుండటంవల్ల సంభవిస్తున్నది. ఆంగ్లాపిను సక్రమంగా ఒక గ్లాసు తీసుకుంటూ ఈ విషపదార్థాలను నరిమివేయుము. నీ జీవనమును మీరింటి ఇలాంటి చిన్నచిన్న జబ్బులన్నీ అతివేగంగా తొలగిపోతాయి.

మొదట, ఆంద్రూస్ మీ నోటిని, నాలుకను శుద్ధంచేసి లేపకార్చును.

పిమ్మట ఆంద్రూస్ కడుపులో చేరుకొని అన్నమును సరిగా చేయును.

తరువాత, ఆంద్రూస్ లివర్‌కు బలం కలిగించి పిత్తమును చక్కగా విడ్డును.

చివ్వటివర మీ అంతఃపురిశుభ్రతను పూర్తిచేయుటకై మీ ప్రేగులను నిస్తేజంగా శుద్ధపరచును. కష్టకారకములైన విషముల నది రుచిచిప్పును. నులబద్ధం లేకుండా చేయును. రక్తం శుద్ధిని కలిగించును. రక్తమును శుభ్రపరచును.

అంతఃపురిశుభ్రతకోసం మీరు సక్రమంగా తెలుకోవలసినది.

ANDREWS LIVER SALT

ఆండ్రూస్ లివర్ సాల్టు

ఆరోగ్యకర పానీయం—బలవర్ధక విరేచనకారి

Health Drink — Tonic Laxative

116



గృహరక్షణమును బలపరచుట

లోకప్రసిద్ధిపొందిన

పి. వి. రాజన్ అండ్ కంపెనివారి

శ్రేష్ఠమైన మదరాసు నస్యం

R. S. సుగంధ ముక్కుపొడి.

అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుడు.

తయారుచేసేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెని, అర్కోణం Arkonam, N. A. Dt

ఆనందదాయకమైన జన్మదినము

తల్లి మొదటిసారి గర్భవతియగుట ఆనందకరమైన సంగతి. కాని ఆమెకు ఇంతకుముందు చెప్పుకోలేని ఆరోపిన-తనకు మారుని భవిష్యత్తు విషయమై, ఆమె ఈ చిన్న పాపను భావిజీవన సంగ్రామమునకు తగుపుష్టిని చేకూర్చగలదా? వీనికి అపజయము వాటిల్లకుండ చేయవలెను.

గర్భవతులకు హార్లిక్స్ అమోఘముగా రోధ్యమనని దాత్రిష్టలను. నమ్మలు ఏరుగుదురు. ఇది పుష్టికరమైన, రుచిగల ఆహారము. తేలికయైనది, సూక్ష్మమైన జీర్ణశక్తికి చాల దోహదం చేయుచుంది. అలసి, నిర్బలులైన గర్భవతులకు అపాయము వాటిల్లకుండుటకుగాను దీనిని సిఫారసుచేయుదురు. ప్రసవమైన తరువాత చంటిపాలను హెచ్చించుటలో రోధ్యమను.

హార్లిక్స్ తల్లిబిడ్డలయొక్క ఆనందమును వృద్ధిపరచును.

హార్లిక్స్

మనుపటివలె జడిపేర్పగా లభించదు. మీకు లభించినప్పుడు వివేకముతో ఉపయోగించుడు.

DRUG PRICE CONTROL

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, నరాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

లివరైన్

పల్లెటూరులలో పట్టబడుచు

18-8-44 రాజా డైమండ్ ఇండస్ట్రీవారి

కామధేనుమార్కు వజ్రములు

TRADE MARK

RANGOON
KAMADHENU MARK
CHEMICAL DIAMONDS

REGISTERED

ప్రస్తుతకాలపు సదీననగలకు మిక్కిలి పొందికగలిగియున్నవి. మా బ్రేడ్ మార్కు సీల్‌పాకెట్లను గమనించికొనుడు. ప్రతి షరాబువ్యాపారులయొద్దను దొరకును.

రాజా డైమండ్ ఇండస్ట్రీ,

పెద్దబజారు, :: తిరుచినాపల్లి.

పార్టనర్లు: ఎం. రామస్వామి చెట్టియార్, ఆర్. సారిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎస్. రామచంద్రన్ పిళ్లై.

Prompt attention to V.P.P. orders.

వి. పి. పి. ఆర్డరులకు తక్షణ శ్రద్ధ.

ఏకగ్రీవముగా ఆమోదింపబడినది

స్వస్తిక్ కోస్టరాయిల్

పరిమళ

SWASTIK

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్., బొంబాయి 15.

451 NAS

సేల్సుడిపో : 158 బి బ్రాడ్వే, జి. టి. మదరాసు.

ప్రకృతి ప్రసాదితము....

దట్టమైన కారడవినుండి ప్రకృతిప్రసాదితమైన చక్కని కలపను కర్రెలు కొట్టువాడు కైవసం చేసుకుంటున్నాడు.

తరువాత, నేర్పరులైన శిల్పులు ఆకలపను అనేక విధాలుగా వుపయోగిస్తున్నారు. ఒక దేశము యొక్క ఐశ్వర్యాభివృద్ధికి కలప, ప్రకృతి దత్తమైన అంగములలో నొకటి భారతదేశమున దైనందిన వర్ధమానమగు పరిశ్రమలకు కావలసిన అక్కరలను సమకూర్చుటయందు నేర్పరులైన చేతులలో గొడ్డలి ప్రముఖపాత్ర వహించును.

మద్రాసు రాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు వి. కనకయ్య చెట్టి అండ్ కో.,
105, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు.
మెసర్సు ఎం. సరఫాలీ అండ్ కో.,
10, శంబుదాస్ వీధి, మద్రాసు.

AGRICO TOOLS

అగ్రికో పనిముట్లు.

తాతాబిరజా అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్. (అగ్రికో డిపార్టుమెంటు,) గోల్మారివారిచే ప్రకటింపబడినది.

బెజవాడలో బియ్యం రేషనింగ్

నెవ్వెంబరుకు వాయిదా పడింది

బెజవాడ, ఆగస్టు 16: బెజవాడలో బియ్యం రేషనింగ్ ఈ నెల 27 వ తేదీ నుండి అమలు జరగదు. తిరిగి సెప్టెంబరు రేషనింగ్ వాయిదాపడినది. కర్రెపుల్లలకు బియ్యానికి చాలా ఇబ్బందిగానే వుంటున్నది. బియ్యంధరలు ఒకరీతిగాలేవు. ఫుట్టరీలలో బస్తా 24-8-9 చిల్లరవర్తకులు రూ 25 లకు అమ్మకచ్చును. కో ఆపరేటివ్ స్టోర్స్‌లో ధర రు 25-12-0 లు. బ్లాక్ మార్కెట్‌లో కొనలసినన్ని బస్తాలు దొరకును. చుండూరు వెంకటరెడ్డిగారి కో ఆపరేటివ్ స్టోర్స్‌లో బియ్యం విక్రయం ఆపుచేయవలసిందని నిన్న బెజవాడ సబ్ కలెక్టర్ స్పెషల్ ప్రజ్జేషింగ్ ఆఫీసర్లుపచ్చి చూసి ఆజ్ఞాపించిరి. ఇంతలో 300 మంది కూలినాలిజనంచుట్టూ మూగి చెప్పుకోగా బియ్యం విక్రయానికి తిరిగి వారు అనుమతించిరి.

రేషనింగ్

నంద్యాల: స్థానిక రేషనింగు ఆఫీసరు అగు శ్రీయుత పి. నారాయణరావుగారి అధ్యక్షతను యిచటి రేషనింగు పాపుల సమస్థాన, హోటలు యజమానుల సమావేశము జరిగినది. శ్రీయుత ఏ. మాధవరావు, పురుషోత్తంగార్లు రేషనింగుకు సంబంధించిన లెక్కలను వ్రాయుపద్ధతిని గూర్చి సహకారసంఘముల వుపయోగమును గూర్చి వుపన్యసించిరి.

ఒకటికి రెండు పులులు!

నంద్యాల, ఆగస్టు 14: వెలుగోడు గ్రామ సమీపమున చెట్టయందు ఒక పులిదాగి మనుష్యులను, పశువులను మిక్కిలి హింసించుచుండుట గతవారము 'ఆంధ్రపత్రిక' యందు ప్రకటింపబడినది. ప్రస్తుతమున నుదటిదానికి వేరొకపులి తోడై ఎక్కువగా ఆ చుట్టుపట్ల గ్రామ పశువులను చంపుచున్నట్లును, రైతులు మిక్కిలి భయకంపితులై యున్నట్లును వెలియనగుచున్నది. వాటిని కొల్పించ వెలుగోడు రైతుసంఘమువారు వుచిత ప్రయత్నములు గావించుచున్నారు.

జీవహింస నివారణ

విశాఖపట్నం గన్నేరువీధిలో ముత్యాలమ్మ కోవిలవద్ద మొన్నటిరోజున కొంతమంది జీవహింస చేయుటకు ప్రయత్నించగా స్థానిక ప్రేమసమాజమువారు రచటకు వెళ్లి దానిని నివారించిరి.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 17:

కిరుసనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుకోస్తా గిడ్డంగులు) ప్రొత్తరకం మెషినరీపవ్ డిటాచిడుపెట్ 71-0-0 71-4-0 నేదుపెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1 కి పెళ్ళుర్‌రకం 165-0-0 ఎక్సుపెల్లర్ పేల్సుటాక్సు రోజహా 168-0-0 169-0-0 పుంగనూనె 38 పౌనుగలడబ్బా 1 కి 18-6-9 కొబ్బరి నూనెలు (పెరోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలడ 1 వ రకం 195-0-0

పర్కెర: కాన్పూరు 47-5-6. 47-6 9 బంగారు, వెండి: నవరసు 1 కి (రిల్లరధర) 52-2-0 పెట్టాబంగారు తులం 75-15 0 నీనువెండి తులము 100 కి (రెడి) 135-0-0 తులంవెండి 1 కి 1-6-0.

పేల్సుటాక్సు, ప్రత్యేకం.

లోహపు మార్కెటు: ఇనుము కమ్మిపీలలు 1" రు. 0-6 6 టు 0-7-0 2" నుండి 3" పౌను 1 కి 0-6-6 టు 0-7-0 3" నుండి 6" పౌను 0-6-6 టు 0-7-0 ఇనుము కొయ్యమర పీలలు షిలింగు 1 కి 1-0-0 టు 1-4-0 చేతిపంపులు నెం. 2 స్టాకులేదు. ఇంగ్లీషు చేతిపంపులు ఇండియను రకము 20-0-0: గొట్టపుతూలు పంపులు 1¼" 1½" 8 నుండి 12-0-0 కూలాయిల ఇత్తడి మూతలు ½" 2-0-0 కూలాయిల ఇత్తడి మూతలు ¾" 2-8-0 యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు స్టాకులేదు ఎం. ఎస్. రౌండు రేకులు 17-8-0 ¼" రు. 2:-8-0 ¾" నుండి 20-0-0 ½" రు. 17-8-0 26 బి. డబ్ల్యు. జి. 24-8-0 24 బి. డబ్ల్యు. జి. 23-8-0 22 బి. డబ్ల్యు. జి. 23-8-0 మలాము తీగెలు 16 నుండి 20 వరకు బి. డబ్ల్యు. జి. 150 0-0 200-0-0 1 పౌను. యం. యస్. అడ్డ గడియములు మరలు 1 పౌ కి" 1-0-0. 1-8-0 ½" పైగ 0-8-0 0-12-0: ఇత్తడి. గుండ్రనివి కడ్డీలు ¼" నుండి ½" 2-8-0 యల్. బి. ¼" పైగా 2-8-0.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 16:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు 21 49/21.49: డిశెంబరు 21 32/21.34 జనవరి 21 25 / 21.25 మార్చి 21.12 / 21 13 మే 20.90/20.91 జూలై 20.66/20 66 మిడ్లింగ్ హోజరు 22-84

అక్టోబరు (గరిష్టధర) 21 52
(కనిష్టధర) 21.3.

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	21.36
నిన్న ,,	21.18
నేటి ముగింపు వెల	21 49
నిన్న ,,	21 30

పట్టణ వార్తలు

మద్రాసు, ఆగస్టు 17: జిల్లాల లో సహకార పరిశ్రమలు స్థాపించుటకు యిదివరకున్న 6 గిడ్డంగుల జిల్లా పరిశ్రమల ఆఫీసరుగా కాక, మరొక ప్రభుత్వోద్యోగిని నియమించిరి. వారు:— పోలిరెడ్డి పరిశ్రమలశాఖ డైరెక్టరు కార్యాలయము మేనేజరు ఆర్. దొరస్వామి (నెల్లూరు) అంతయ్యకర్ణం, బెజవాడ.

మదరాసు ట్రాంవేపనివారి జీతము, అలవెన్సుల యిబ్బందులగూర్చి అడ్వైజరు సర్. ఎన్. స్ట్రాథీగారికిపద్దకు వెంకటస్వామి నాయుడుగారు 17-వ తేదీన రాయబారం వెడలి.

ట్రాంలో దద్దోజు ఎక్కించుచున్నారని చిత్రపటాలలో 22 రిక్షాలలో 28 గుర్రాలు, తిరువళిక్కేణిలో 18 గుర్రాలు మొత్తం 69 గుర్రాలు రిక్షాలాగుటకు పోలీసులు నిన్నరాత్రి పట్టుకున్నారు వీళ్లమీద చార్జి పెడతారా.

మదరాసు మహమ్మదీయ కాలేజీలో తెలుగు భాషకూడ నేర్పుటకు ప్రభుత్వంవారు అనుమతించిరి. ఒక పండితుని పార్టుటైము ఉద్యోగిగ నియమించునని తెలియుచున్నది.

రిటైర్డు డెప్యుటీ కలెక్టరు శ్రీ ఎ. కృష్ణస్వామిగారు దక్షిణ మద్రాసు ప్లానింగ్ కమిటీ టౌన్ ప్లానింగ్ కొన్ని పెళ్లనుమూడటానికి ఆఫీసరుగ నియమించబడ్డారు.

మదరాసు కాంగ్రెసు మునిసిపలుపార్టీ ఆగస్టు 13 వ తేదీన జరిగినపుడు, కె. వెంకటస్వామి నాయుడుగారు నాయకులుగను, ఆదికేశవులు నాయకరు, ఎన్. రాజగోపాలనుగార్లు, డిప్టీ లీడర్లుగను, టి. చంగల్వరాయుడుగారు, విప్రుగను ఎన్నుకొనబడిరి.

ఈ సంవత్సరం డిసెంబరు 12 వ తేదీతో కార్పొరేషను రెవెన్యూ ఆఫీసరు శ్రీ యం. కృష్ణరావునాయుడు వుద్యోగకాలం అయిపోతున్నందున బాగా అనభవం కలిగిన నలుగురు సీనియర్ డెప్యూటీ కలెక్టర్ల పేర్లు సూచించవలసిందని ప్రభుత్వాన్ని అడగవలసిందని కౌన్సిలుకు కమిషనరు సిఫారసు చేశాడు.

ఉర్లగడ్డ కొనగోలు డిపోఒకటి ఉదకమండలంలో స్థాపించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. కె. జి. శేషప్పభండారిగారిని యిందు ఉద్యోగిగ నియమించిరి. ఈ స్కీముకి రూ 1,50,000 మంజూరుచేసిరి.

క్రిమినలు బ్రైబ్సుకి చెందిన యానాదుల సెటిల్‌మెంటులందు అజీజుపురం, సిద్ధాపురం, సీతానగరం, చింతలదేవి, బిట్రగుంటలందు ప్రభుత్వంవారి చేతన, స్టూడెంట్ పురమునందు రక్షక సైన్యముచేతను పరిశ్రమలలో యుద్ధావసరములకు తగినవరకు తయారుచేయించబడుచున్నదని, ప్రభుత్వంవారి నివేదికయందు తెల్పుచున్నారు. రెండుచోట్ల 8 స్టాండర్డు వరకును, తక్కిన చోట్ల 5 స్టాండర్డు వరకు పాఠశాలలు గలవు.

కర్నూలుజిల్లాలో యానాదుల వలసలు 15 గలవు 2220 కుటుంబాలు 8990 జన సంఖ్యగలదు.

దక్షిణ కనరాజిల్లాలో ఉడిపియందు ప్రకటించిన బడుచున్న 'అంతరంగం'లో (వారపత్రిక) జూను 13 వ తేదీన ఆక్షేపణీయమగు వ్రాతలున్నందున ప్రచురణకర్త కె. హోనయ్య శెట్టిగారిని ప్రభుత్వంవారు రూ 500 ధరావతు సెప్టెంబరు 10 లోగా చెల్లించుమని కోరిరి.

తిరువళ్లూరు వరకుడు మునస్వామి పర్మిటు లేకుండా 10 బస్తాల చింతపండు ఎగుమతి చేసినందుకు పట్టుకున్నారు.

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు, దక్షిణ ఆర్కాడు, తిరుచునాపల్లి, తంజావూరు, మధుర, మలబారులందు బియ్యమ్మగిడంగులందు ఉద్యోగములు ఎసంషియలు సర్వీసులుగ పరిగణించుచు ప్రభుత్వంవారు ఉత్తరువుచేసిరి.

బండిచక్రాలకు ఇరుసులకు ఉక్కు మదరాసు నగరానికి రాగానే, కంట్రోలరు ఏ వ్యాపారస్తులవద్ద దొరకునో వారి పేర్లు ధరలు పత్రికలలో ప్రకటించును. అంతవరకు వ్యాపారస్తులవద్ద పెట్టుకొని ఉక్కును 112 పౌనులకు రూ 17-8-0లు, పెట్టు అయినదానికి రూ 18-4-0 మించి కొనరాదని తెలుపుచున్నారు.

స్మాల్ కాజ్ కోర్టు చీఫ్ జడ్జి

పై ప్రభోగం నింపేప్పుడు స్థానిక న్యాయవాదులనే ఒకరిని నియమించాలనీ ఈమధ్యన ఈ విషయాన్ని ప్రభుత్వం వారంతే లక్ష్యంచెయ్యకపోవటం అన్యాయమనీ ప్రభుత్వానికి మద్రాస్ ఆడ్వొకేట్సు అసోసియేషనువారు విన్నవించుకున్నారు.

కొత్తి ఐదవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు

మదరాసు, ఆగస్టు 15: రావు సాహెబ్ ఎన్. శేషగిరిరావునాయుడుగారు శ్రీయుత కుమరయ్యగారికి బదులుగా ఐదవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుగా నియమింపబడిరి.

చక్కెర ధరలు

మదరాసులో చక్కెర ధరలను యీ దిగువరీతిని కలక్టరు నిర్ణయించెను:—

చక్కెర (తెలుపు) వీశ 0-11.2 బూరా గిడ్డంగిధర మణును రూ 19 6 6 వీశ 0-12-3 కలకండ గిడ్డంగిలో మణుకు రూ 22-1-3 వీశ 0-14 3.

పైశిడెన్సీ కళాశాల తెలుగు సంఘం

చెన్నపురి, ఆగస్టు 17: "ప్రపంచంలో దారిద్ర్యం, నిరుద్యోగం తొలగి సుస్థిరమైన శాంతి స్థాపించవలెనంటే పరిస్థితులు మారితే చాలదు. ప్రజాహృదయం పరివర్తన పొందాలి" అని ప్రొ॥ మామిడిపూడి వెంకటరంగయ్యగారు నిన్న సాయంత్రం ప్రెసిడెన్సీ కళాశాల తెలుగుసంఘ ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. శ్రీ ఎం. శివాజీగారు అధ్యక్షత వహించారు.

కొన్ని పునర్నిర్మాణ సమస్యలు అనే విషయాన్ని ముచ్చటిస్తూ శ్రీ వెంకటరంగయ్యగారిల్లా చెప్పారు:-మానవ జన్మలో ఆదర్శానికి ఆవరణకు వైరుధ్యం కనిపిస్తోంది. ఆధునిక కాలంలో జ్ఞానం ఎంతో అభివృద్ధి అయింది. కాని దానికి తగినట్లు హృదయము వికాసం కాలేదు. అందువల్ల సంఘ శ్రేయానికి అవసరమైన సోదరభావంకన్న ద్వేషభావం హెచ్చిపోయింది. శాంతిని నెలకొల్పటాని కని ప్రజ లేర్పరచుకొన్న ప్రభుత్వాలు ఎక్కువ అశాంతికే కారకాలౌతున్నాయి. ప్రజాస్వామ్యం అని చెప్పుకొనే ప్రభుత్వాల్లో ఏపదుగురో ధనికస్వాములు పరిపాలిస్తున్నారు. కాని ప్రజాభిప్రాయం ప్రస్ఫుటం కావటంలేదు. వారేశాసనాలు చేసి నా ధనిక శ్రేయాన్నెంచే చేస్తున్నారు. దాని ఫలితంగా బీదలకు మేలు కలగకపోవటం, జరుగుతోంది. జాతులకు జాతులకు, స్పర్ధలు పెరిగిపోయి, స్వలాభాపేక్ష పెరిగి 20 ఏండ్లకు 25 ఏండ్లకు ఒకసారి యుద్ధం బయలుదేరుతోంది: ప్రపంచాన్ని పునర్నిర్మాణం చెయ్యవచ్చు. అందుకు ప్రాంచి విప్లవమూ రష్యా నిర్మాణపద్ధతిలే మనకు సాక్షి. ఎవరిమంచి వారే చూసుకోకుండా పొరుగువారి సుఖాన్ని కనిపెట్టి వర్తించినపుడే ఈ యుద్ధాలు తగ్గవచ్చు. శాంతి నెలకొల్పవచ్చు.

మహాదేవ దేశాయి ద్వితీయ వృతవార్షికం

చెన్నపురి, ఆగస్టు 16: "దేశం కోసం ప్రాణాలర్పించిన ధీరుడు దేశాయి. ఆతని అడుగుజాడలనే విద్యార్థులు వర్తించాలి" అని శ్రీ సి. ఎస్. ముత్తుంగ మొదల్యారుగారు నిన్న సాయంత్రం గోఖలేహాలులో ఇండియన్ స్టూడెంట్సు కాంగ్రెసు ఆధ్వర్యాన జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

'హరిజన్' పత్రికద్వారా, గాంధీజీకి కుడిభుజమై శ్రీ మహాదేవదేశాయి చేసినసేవ అనుపమమనీ, గాంధి - జిన్నా సమావేశం ఫలితం ఏమైనా, బ్రిటిషువారితో స్వాతంత్ర్యపోరాటం సాగించటానికి విద్యార్థులు, దేశాయిని ఆదర్శముగా నుంచుకొని వర్తించాలని అధ్యక్షులు చెప్పారు.

శ్రీయుత అమ్మస్వామి నాథన్, శ్రీ మోటూరి సత్యనారాయణ మున్నగువారు దేశాయి గుణగణాభివర్ణనం చేసినమీదట సభ ముగిసింది.

నెల్లూరు జిల్లాలో వైడూర్యాలు

ప్రభుత్వ ఖనిజశాఖవారు నెల్లూరు అగ్రహారం ప్రాంతాలలో పరిశోధనలు చేయగా కొన్ని చోట్ల వైడూర్యాలు గల అభ్రకం గడ్డలు అగుపడినట్లు, వాటిని ఎవ్వరు తీసి పరిశుభ్రం చేసి విక్రయానికి తెచ్చుట లేదనియు తెల్పుచు ప్రభుత్వంవారు ప్రకటించిరి.

చంగంలోని లక్ష్మీనారాయణ గనియందు 8 అడుగుల పొడవుగల వైడూర్యాలు కూడ నీలం, ఆకుపచ్చ, పసుపురంగులు కలిగియున్నవి దొరికినవి. అట్లే గోపాల బృందావన, వసంతకల్యాణి, కుబేర, తెల్లబోడు, నిత్యకల్యాణి, అనంతమడుగు మున్నగు 11 చోట్ల గనులలో వైడూర్యపు రాళ్లు అగుపడెను.

కడప కర్నూలు జిల్లాలందు కూడ కొట్టూరులో, నాగనపల్లి, జంగంరాజపల్లి, కోయిలకుంట్ల, బసదపురం, చిట్యాలయందు సీసపుగనులపడినవి. గలేనా, క్వార్టజు జాతిరాళ్లుగూడ అగుపడినవి.

నెల్లూరు జిల్లాలో పార్లపల్లి గనియందు సకరగనియందు సావస్సకింగూడ అగుపడినది

క్రైస్తవకళాశాల ఆంధ్రసంఘం

పై సంఘంలో శ్రీజ ధ్యాల గౌరీనాథశాస్త్రి గారు "సంగీతకళ" అనే విషయాన్ని గూర్చి 18 వ తేదీ శుక్రవారం సాయంత్రం 5-45 గం॥లకు ప్రదర్శన పూర్వకం వుపన్యాసం చేస్తారు శ్రీ పి. వి. ఆర్. శర్మ (ఆంధ్రపత్రిక)గారు అధ్యక్షత వహిస్తారు.

కావలెను

డిస్ట్రిక్టుబోర్డు ఇంజనీరింగు ఆఫీసు, కడప.

ఈ బోర్డుక్రింద, ఓవర్ సీరుగాను డ్రాఫ్స్‌మన్‌గాను పనిచేయుటకు అప్పర్ సబార్డినేట్ అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము నెలకు రు 70/- లున్ను హెచ్చుధరల అలవెన్సు రు 18/- లున్ను యివ్వబడును.

(సం.) వి. రాఘవరెడ్డి,
ప్రెసిడెంటు, డిస్ట్రిక్టుబోర్డు, కడప.

కాన్పూరు, ఆగస్టు 16: జిల్లా కమ్యూనిస్టుపార్టీకి చెందిన ఎస్. రామచంద్రన్, నిర్బంధగార్లను ఇండియా రక్షణచట్టము క్రింద 129 వ సెక్షనుక్రింద పోలీసులు అరెస్టుచేసిరి.

ఆగస్టు 18-వ తేదీ నుండి

జెంగుళూరు సిటి విజయలో

డిక్ పిక్చర్సువారి "కోవిత్"

* హుసేన్ బాను * త్రిలోక్‌కపూర్ * యాకూబ్ * కల్యాణి * సునేత్ర * మీర్జా ముషారఫ్

నటించిన ఫిలిం.

డైరెక్షన్: రాఫిక్ రిజ్వీ

సంగీతము: బషిర్ దేవ్వి

జాతీయైక్యత వాంఛించువారందరికి అంకితం చేయబడినది

శ్రీ బాలకృష్ణ రిలీజు.

రాజా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.

చీరాల వర్తకునికి ఖైదు

బాపట్ల ఫస్టుక్లాసు ఎడిషనల్ మేజిస్ట్రీటు కె. సాంబశివరావునాయుడు గారు చీరాల వర్తకుడైన పల్లపోరు వెంకటసుబ్బయ్యకు చట్టవిరుద్ధముగా గుడ్డను అమ్మినందువల్ల 1 వారం కఠినశిక్షవిధించిరి.

Emergency call

The I.A.M.C. urgently needs Licentiates

The army offers scope for specialization in all branches of surgery and medicine with improved facilities for professional and technical training.



Qualifications: Applicants must be fit for active military duty, below 45 years of age and possess the L.C.P.S., L.S.M.F., L.M.F., L.M.P. or an equivalent medical qualification, entitling them to be registered medical practitioners.

Licentiates receive their commissions direct into the Indian Land Forces and are posted to the I.A.M.C.

"A" CLASS SERVICE: Provides for general service and an opportunity for service overseas. Pay Rs. 400 p.m. for 2nd Lieuts. to Rs. 1,350 p.m. for Lieut.-Colonels.

"B" CLASS SERVICE: For service within Indian limits. Maximum promotion to rank of Captain. Pay from Rs. 250 p.m. for 2nd Lieuts. to Rs. 550 p.m. for Captains.

SPECIAL PAY AND ALLOWANCES to officers of either "A" or "B" class service:-

Antedate of Commission up to 2½ years reckoning for pay and promotion at the rate of 3 months for every year of professional experience. *Specialist Pay* amounting to Rs. 100 p.m. *Charge or Command Pay* from Rs. 30 to Rs. 240 p.m. *Outfit Allowance* Rs. 733. *Gratuities* one month's average pay for each completed year of service. *Pensions* Disability, Family and Widows' Pensions, as laid down by Regulations for I.A.M.C.

Full particulars and application forms obtainable from:-The head of the Provincial Medical Department (Surgeon-General or Inspector General of Civil Hospitals) or the Director-General Indian Medical Service, New Delhi, or from Officers Commanding, Indian Military Hospitals or the Director of Medical Services, G.H.Q. New Delhi.

Indian Army Medical Corps

Full particulars and application forms obtainable from the head of the Provincial Medical Department (Surgeon-General or Inspector-General of Civil Hospitals) or the Director-General, Indian Medical Service, New Delhi, or from Officers Commanding Indian Military Hospitals or the Director of Medical Services, G.H.Q., New Delhi.

AAA 1029



కాలేయం సరిగా పనిచేస్తున్నవారివద్దనే ఆనందమనో స్నేహమైన ముఖవికాసము గోచరించును. కాలేయము సక్రమముగా పనిచేయని తత్వముగలవారికి ఆపద్బంధువు లివర్జెన్.

దాన్ని గురించి మీ డాక్టరును అడగండి.

LIVERGEN

SPW

STANDARD PHARMACEUTICAL WORKS LTD.
CALCUTTA

ST-5

మద్రాసుకు డిపో మేనేజరు: వి. పి. శివంగారు, 114, నైనియప్పనాయక్ వీధి, పి. టి. మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.